మంత్రివర్గం ఎవరిది? ఆంధ్ర అసెంబ్లీలో ప్రతిపక్ష, సభా నాయకుల తర్కం —3 వ పేజీ

ఆంధ్రపత్రిక

భారతదేశంలో పశు సంపద రక్షణ అభివృద్ధికి జరుగుతూవున్న కృషి —4 వ పేజీ

THE ANDHRA PATRIKA MADRAS సంపుటం 41 సంచిక 211 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 5-11-1954 Reg No M. 1118 6 పేజీలు వెల 1 అణా

318923

'శాసనసభ తీర్మానాన్ని అమలుజరపనిమంత్రివర్గంలోవిశ్వాసంలేదు'

గవర్నరు ప్రసంగానికి కృతజ్ఞత తెలిపే తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

బలాబలాలపరీక్షలో ప్రభుత్వం తొలిపిజయం

రాష్ట్రాభ్యుదయానికి శాయశక్తుల కృషిచేస్తున్నామని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

కర్నూలు, నవంబరు 3, శాసనసభ ద్వితీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నరుచేసిన ప్రసంగానికి కృతజ్ఞతాభినందనలు తెలిపే తీర్మానాన్ని ఆంధ్ర శాసనసభ నేటి సాయంకాలం ఆమోదించింది గవర్నరుప్రసంగానికి కమ్యూనిస్టు సభ్యుడు ప్రతిపాదించిన సవరణకు అనుకూలంగా 59 వోట్లూ, వ్యతిరేకంగా 67 వోట్లూ రావడంతో ఈ సమావేశంలో ప్రభుత్వానికి విజయం సిద్ధించింది. (ఈ వివరాలను ఆంధ్రపత్రిక నిన్ననే ప్రకటించింది) ఇద్దరు సభ్యులు ఈ వోటింగులో తటస్థంగా వున్నారు స్పీకరుతోసహా మొత్తం 129 మంది సభ్యులు సమావేశానికి హాజరయారు ప్రభుత్వపక్షానికి చెందిన ఏడుగురు శాసనసభ్యులూ, ప్రతిపక్షపార్టీలకు చెందిన శాసనసభ్యులు నలుగురూ మొత్తం పదకొండు మంది సభ్యులు సమావేశానికి రాలేదు

"దారిద్ర్య నిర్మూలనకు ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తున్నది. వచ్చే రెండు సంవత్సరాలలో ఇప్పటికి కింకు స్థానపలు జరిగిన ఇరవై ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి అవుతాయి కల్లుసీళ్ళతో ప్రాజెక్టులు కట్టడం కాదు ఇష్టం కాదు" అని గవర్నరు ప్రసంగంపై గత మూడు రోజులూ జరిగిన చర్చకు సమాధానం చెబుతూ సభా నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అన్నారు

చర్చకు సమాధానంగా సభా నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఇలా అన్నారు

"ఈ చర్చకు మూడు రోజులు అవసరం రెండు రోజులు చాలు అనుకున్నాను కాని, ప్రతిపక్షీయులు మూడు రోజులు కావాలి అన్నారు కాదనలేక ఇంతవరకూ వలిపేయింది మాట్లాడారు యీ చర్చలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపక్ష పక్షనేతలూ!

శ్రీ సంజీవరెడ్డి: పోనీ ప్రతిపక్ష సభ్యులు అని అంటాను చర్చలు బాగానే ఉద్రేకాలు లేకుండా, ప్రశాంతంగా జరిగిపోయాయి కర్నూలులోని చల్లని వాతావరణంవల్ల అందరి మనస్సులు చల్లగా వుండినయి కాగిరెడ్డిగారు పాడుగాటి ఉపన్యాసం చేశారు కాగానే చేశారు. కాని, వారు తమ ప్రసంగంలో ముఖ్యమంత్రిగారిని అగౌరవపరిచే ధోరణిలో మాట్లాడారు ముఖ్యమంత్రికి అధికారం లేదనీ అంతా ఉపముఖ్యమంత్రి అధికారమే పడుతున్నదనీ అన్నారు అదే విషయం పొక్కి పొక్కి అన్నారు ప్రకాశంగారి వాయిత్వం క్రింద నే మేమంతా పనిగా పైకివొచ్చినవారము ప్రకాశంపంతులుగారు కొంతకాలం ప్రతిపక్షంలో వున్నా, తిరువాతి తమ ఆలోచ్యాన్ని కూడా లెక్క చేయకుండ ముఖ్యమంత్రి కార్యాలను స్వీకరించి మమ్మల్ని పడు పుతున్నారు దీనికి అంతా హర్షిస్తున్నారు అయితే పంతులుగారు కాగిరెడ్డిలాగా ఉద్రేకపడి పనిలేకపోయేచ్చును మనం ఎవరమూ పంతులుగారు రాజకీయాలలోకి వచ్చేటప్పటికి పుట్టనయినవారేం కాదు. రాజకీయంగా ఏమైనా అనినా పంతులుగారిని వ్యక్తిగతంగా అగౌరవపరచరాదు

"ఇట్లాంటిదే ఇంకో మూడురోజుల చర్చ ఉన్నది అది రేపటినుంచీ జరుగుతుందికదా! అప్పుడే ఈ కమ్యూనిస్టులను గురించి చెబుదామనుకున్నాను వీరి చరిత్ర చాలా పాపపుది-చాలావుంది దాన్ని గురించి చెబుతాను అయితే హనుమంతరావుగారు మొత్తానికి బాగానే మాట్లాడారు అసలు కమ్యూనిస్టు నాయకులు హనుమంతరావుగారే ఏదో రాయలసీమవారు ఎడ్డిపోతారని కాగిరెడ్డిని నాయకుడు అన్నారు

శ్రీ హనుమంతరావు ఇందాక నాగి

(4 వ పేజీ చూడుడు)

ప్రతిపక్షంపై నల్లేరు మీద నడకే

మంత్రివర్గ ప్రతినిధి అభిప్రాయం

కర్నూలు, నవంబరు 4: ప్రతిపక్షంవారు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం శనివారంనాడు వోటింగుకు వచ్చినప్పుడు ప్రభుత్వం నల్లేరుమీద నడకలా, అవిశ్వాస తీర్మానాన్ని తేలికగా ఓడించి వేస్తుంది అని మంత్రివర్గ ప్రతినిధి ఒకరు యివాళ అన్నారు ఇందుకు దృష్టాంతంగా, గవర్నరు ప్రసంగంపై ధన్యవాద తీర్మానంమీద నిన్న జరిగిన వోటింగు ధోరణిని ఆయనప్రస్తావించారు

పి టి ఐ విశేషరితో మాటాడుతూ

(3 వ పేజీ చూడుడు)

సుబ్బతాతరాజు గారిపై శిక్షణ చర్య

పార్టీనుండి తాత్కాలికంగా తొలగింపు

కర్నూలు, నవంబరు 4 శాసనసభ ప్రజాసోషలిస్టుపార్టీ నిన్న రాత్రి యిక్కడ సమావేశమై, సుబ్బతాతరాజుగారిని తక్షణం పార్టీనుండి తాత్కాలికంగా తొలగించాలని నిశ్చయించింది

సుబ్బతాతరాజుగారు, గవర్నరు ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి తమ పార్టీ ప్రతిపాదించిన సవరణకు, నిన్న పార్టీయంత్రం వ్యతిరేకంగా ఓటు చేసిన కారణంగా పార్టీ యీ శిక్షణ ఉద్యతీసుకొంటున్నది

అఖిలభారత ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం, "మిమ్ము పార్టీనుండి పూర్తిగా బహిష్కరించేంతవరకు పార్టీనుండి తాత్కాలికంగా మిమ్ము తొలగించడమైంది" అని పార్టీ కార్యదర్శిగారు శ్రీ కుప్పారాజాగారికి వ్రాసిన లేఖలో తెలుపబడింది

శాసనసభ ప్రజాసోషలిస్టుపార్టీవారు యీ విషయం, రాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గంవారికి తెలియపర్చారు. రాష్ట్ర పార్టీ కార్యవర్గం నవంబరు 6 వ తేదీన కర్నూలులో సమావేశమవుతున్నది సుబ్బతాతరాజుగారిని పార్టీనుండి తొలగించడంయూలంగా, శాసనసభలోని పార్టీసభ్యత్వం, 9 నుండి 8 కి తగ్గారింది (పి టి ఐ)

సిగ్గుబంధంగా ఎవరు సహాయం చేసినా స్వీకరిస్తాం

రష్యా సాంకేతిక సహాయం ప్రతిపాదనకు కేంద్ర వాణిజ్యమంత్రి హర్షం

న్యూఢిల్లీ, నవంబరు 3, రష్యా ఈ దేశానికి చేస్తానని బాగ్దాదంచేస్తున్న సాంకేతిక సహాయాన్ని తాము సమతి పొందకేతిక సహాయ మార్గంద్వారానే పొందదలచుకున్నామని, రష్యా ఆ సాంకేతిక సహాయాన్ని ఆ మార్గంద్వారానే సమకూర్చవచ్చునని భారత వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి విదేశీ విలేఖరుల సంఘంవారు తనకు ఇచ్చిన విందు సందర్భంలో మాట్లాడుతూ అన్నారు

ఈ సందర్భంలో ఈయన రాజ్యాంగానికి భారత ప్రభుత్వం తలపెట్టిన సవరణలనుగురించి వాటి అర్థాన్ని సరించిగూడా మాట్లాడారు ఈ సవరణలకు ఏ ఒక్కరికీగాని ఆక్షేపణ గమనించినప్పుడు రాజ్యాంగం ప్రకారంఇవ్వబడివున్న పరిహారాన్ని ఎగకొట్టడానికి ప్రయత్నపెటడంలేదు, రాజ్యాంగాన్ని నియమవిధి కాలాలను సురక్షితం చేయడానికి మాత్రమే ప్రయత్నపెడుతున్నాం అన్నారు

భారతదేశం పారిశ్రామికాభివృద్ధి యొక్క గమనాన్నిగురించి అది త్వరితగతిని పురోగిపోతున్నదని, రెండో ఎంపర్సి ప్రణాళికలో ఇది ఇంకా జోరుగానాగుతుందని, ఈ రెండో ప్రణాళికలో ఈ పారిశ్రామిక వ్యవహారం "బొంబాయి పథకం" ఎత్తువుంటుందని వివరించేశారు అయితే పారిశ్రామిక కార్యక్రమం సమగ్రంగా నిర్వహిస్తూ అంటే కొంతకాలపోతే కొంతవన్నా విదేశాలనుంచి సహాయం అవసరం ఈ సహాయం ముఖ్యంగా విదేశీ మారకపు ద్రవ్యం కొంతగా కావలసివుంది ఈ సహాయాన్ని ఈ దేశం దగరనుంచి, అదేశం నుంచిమాత్రమే తీసుకోవాలన్న నిబంధనలేమీ మాకులేవు ఏ దేశం ఇట్టిసహాయాన్ని చేస్తే ఆ దేశం దగ్గరనుంచి తీసుకుంటాం మాకు కావలసిందల్లా ఒక్కటే ఈ సహాయాలకు వెనకమరకులేమీ వుండకూడదు అనిఅన్నారు

భారతదేశం త్వరితగతిని పారిశ్రామికం కావలసివున్న అవసరాన్ని గూర్చి మాట్లాడుతూ, అట్లా జరిగితేనేగాని గడ్డుగావున్న నిరుద్యోగ సమస్యలు పరిష్కారం కావడం గాని, ప్రజల జీవన ప్రమాణం హెచ్చుడంగాని జరగదని, అందుకే ప్రభుత్వం ఈ కార్యనిర్వహణాన్ని తనవిధిగా భావిస్తున్నదని శ్రీకృష్ణమాచారి వివరించేశారు 1948 లో ప్రకటించిన పారిశ్రామిక విధానాన్నే ప్రభుత్వం ఇప్పుడు, గూడా అనుసరిస్తున్నా, అందులో వివరాలమాత్రం చాలా మార్పులు చెందాయన్నారు. ఈ పారిశ్రామిక వ్యవహారానికి సంబంధించినంతవరకు ప్రభుత్వం ఉత్పత్తిపెరుగుతూన్నదన పరిశ్రమలమీదనే తన దృష్టిని కేంద్రీకరించి పని చేస్తుందని, వినిమయ వస్తూత్పత్తిని ప్రైవేటు పరిశ్రమలవారికి వదులుతుందనిగూడా ఆయన చెప్పారు

విదేశాలనుంచి సహాయం పొందడం విషయంలో, తాము చాలావరకు రాండల్ కమిషన్ నివేదికార్థాలతో ఏకీభ

(3 వ పేజీ చూడుడు)

తెనాలివద్ద పంచదార ఫ్యాక్టరీ స్థాపనకు ప్రభుత్వ సుముఖత

కర్నూలు, నవంబరు 4: గుంటూరుజిల్లా తెనాలి సమీపంలో సహకార పద్ధతిని ఒక పంచదార ఫ్యాక్టరీ ఎర్పాటుచేయడానికి ఆంధ్ర ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు నమ్మకంగా తెలియవచ్చింది

ఆంధ్ర ప్రభుత్వ వ్యవసాయశాఖామంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిగారు ఇటీవల రాష్ట్రంలో అటువంటి ఫ్యాక్టరీ స్థాపించే ప్రయత్నాలకు ప్రభుత్వం తోడ్పడగలదని వెలడించిన సంగతి పాఠకులకు విదితమే

కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ ఆలపాటి వెంకటరామయ్య వ్యవసాయశాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారిని ఎర్రిమలశాఖామంత్రి శ్రీ ఎటూరిలింగమూర్తిగారిని తెనాలి సమీపంలో పంచదార ఫ్యాక్టరీ స్థాపించేటందుకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు ప్రయత్నాలు ఆరంభించవలసిందిగా మంత్రులు శ్రీ వెంకట్రామయ్యగారికి చెప్పినట్లు తెలుస్తున్నది శ్రీ వెంకట్రామయ్యగారికి గుంటూరుజిల్లా సహకార బ్యాంకుతో సన్నిహిత సంబంధం వున్నది. (న్యు వి)

కృషికార్‌లోక్‌పార్టీవారి అవిశ్వాస తీర్మానంపై అసెంబ్లీ చర్చ ప్రారంభం

కమ్యూనిస్టు ప్రతిపాదనల ఉపసంహరణ: స్వతంత్రసభ్యునిఆక్షేపణత్రోసివేత

కర్నూలు, నవంబరు 4: ఆంధ్ర మంత్రివర్గంపై కృషికార్ లోక్ పార్టీ నాయకుడు శ్రీ గాతు లచ్చన్నగారు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం మీద ఇవాళ శాసనసభలో చర్చ ప్రారంభమైంది

అంతక్రితం, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శాసన మంత్రివర్గంపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాలను ఉపసంహరించుకున్నారు

మధ్యనిషేధ సమస్యపై శాసనసభ తీర్మానాన్ని అమలు జరుపనందుకు, మంత్రివర్గంపై యీ అవిశ్వాస తీర్మానం ప్రతిపాదింపబడింది

గవర్నరు ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రతిపాదించిన సవరణ మూడిరిగానే, యీ అవిశ్వాసతీర్మానం ఉన్నదిగాబట్టి, యీ తీర్మానం, శాసనసభ యీ సమావేశంలో చర్చకురాకూడదని శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం గారు తెచ్చిన అధ్యక్షతీర్మాన్ని స్పీకరు వెంకట్రామయ్యగారు త్రోసిపుచ్చారు.

"1954 మే 27 తేదీన ఈ శాసనసభ తీర్మానించినప్రకారం, రామమూర్తి కమిటీ శిఫార్సులను ప్రభుత్వం అమలు జరుపకపోయినందులకు, యీ శాసనసభ ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటిస్తున్నది" అని లచ్చన్నగారి అవిశ్వాస తీర్మానంలోఉన్నది

ప్రశ్నోత్తరాల సమయంకొనాగానే శ్రీయుతులు నాగిరెడ్డి పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారులు తమ అవిశ్వాస తీర్మానాలను ఉపసంహరించుకోవాలని ఆ వెంటనే లచ్చన్నగారు తమ తీర్మానం ప్రతిపాదించారు

శ్రీ రొక్కం లక్ష్మీనరసింహంగారు చేచి, ఈ తీర్మానం ప్రతిపాదించడానికి వీల్లేదన్నారు "నిన్న గవర్నరు ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి ప్రతిపాదించిన సవరణ, యీ అవిశ్వాస తీర్మానం యింకుమీందు ఒకేలాగున ఉన్నవి నిన్న శాసనసభ తిరస్కరించిన శ్రీ పద్మనాభరాజాగారి సవరణ ప్రతిపాదనలే గూడా యిదివిషయం ఉన్నది అదేమిటంటే రామమూర్తి కమిటీ శిఫార్సుల ప్రభుత్వం అమలుజరుపలేక పోయిందని ఈ అవిశ్వాస తీర్మానాన్ని మళ్ల కొత్తగా ప్రవేశపెట్టనిస్తే, శాసనసభా కార్యక్రమ నిబంధనలను ఉల్లంఘించినట్లే అవుతుంది" అని శ్రీ లక్ష్మీనరసింహంగారు అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ ఇంచుమించు ఒకే మాదిరిగా ఉన్న తీర్మానాలను ఒకటి ఓడిపోయినా మిగతావాటిని శాసనసభలో ప్రతిపాదించనిచ్చే ఆధారం యిదివరకే యివ్వబడిందని, అంటూ, లోగడ రాజధాని పశ్చిమపై స్పీకరుయిచ్చినరూలింగు సమయం చేర్చుకున్నారు నిన్నటి సవరణ ప్రతిపాదనను యీ అవిశ్వాస తీర్మానానికి భేదం ఉన్నదని అన్నారు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ కర దాచారిగారు, స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చర్చలో పాల్గొన్నారు

శ్రీ ఎన్ బి ఎల్ నరసింహారావు గారు మాట్లాడుతూ, ధన్యవాద తీర్మానానికి సవరణ ప్రతిపాదించడం గవర్నరు ప్రసంగంలో లేనివాటినిగురించి విచారం తెల్పడమే, అవుతుంది ఇవాళటితీర్మానం మంత్రివర్గంపై అవిశ్వాసం ప్రకటించడం, కాబట్టి రెండుతీర్మానాలు యింగుమీందు ఒకటిగాదు శాసనసభ్యాయకుడు అంగీకరించినట్లయితే, శాసనసభ నిబంధనలలోని 60 వ నిబంధన తాత్కాలికంగా రద్దుచేయవచ్చు అని అన్నారు.

స్పీకరు శ్రీ వెంకట్రామయ్యగారు యీ విధంగా తమ నిర్ణయం ప్రకటించారు

గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలర్పించే తీర్మానానికి, సవరణలు ప్రతిపాదించినప్పుడు ప్రభుత్వ విధానానికి సంబంధించిన అన్ని విషయాలు స్థూలంగా చర్చించవచ్చు ఆ విషయాలపై కొంతకాలీయంగానే గాని ప్రత్యేకంగా నిర్ణయాలు జరుగవు ఇలాకాక 48 నిబంధన ప్రకారం ప్రతిపాదింపబడే తీర్మానం, మంత్రి వర్గాన్ని అభిశంసించే తీర్మానమైనా అవిశ్వాసం ప్రకటించేది అయినా అది ఖచ్చితమైన తీర్మానం గవర్నరు ప్రసంగంలోని ఏ విషయంపైనైనా వచ్చే సవరణపై వోటింగు తీసుకొన్నంతే మాత్రాన, 48 నిబంధన ప్రకారం ప్రతిపాదించే తీర్మానానికి అది అడ్డురాదని, నా అభిప్రాయం కాబట్టి ఇప్పుడు యీ తీర్మానాన్ని ప్రతిపాదించరాదనే

(5 వ పేజీ చూడుడు)

యుగోస్లావియా భారతదేశ మిత్ర బంధాలు

రాష్ట్రపతి ఆకాంక్ష

న్యూఢిల్లీ, నవంబరు 3: 'మార్షల్ టిటో త్వరలో భారతదేశం రావడం నాకు అయనకూ కాదు భారత మహాజనులకు చాలా సంతోషం కలిగిస్తున్నది ఇండియా యుగోస్లావియాల మధ్య యిదివరకే దీర్ఘదేశ మిత్రబంధాలు అయన కాకపల్ల మరింత దృఢపడినవని ఆశిస్తున్నాను' అని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఈ రోజ ఇక్కడ ప్రకటించారు

రాష్ట్రపతి భవనంలో ప్రత్యేకంగా జరిగిన ఒక ఉత్సవంలో యుగోస్లావియా రాయబారి అవనాళ్లను రాష్ట్రపతి అంగీకరిస్తూ 'మా ప్రభుత్వ వైదేశిక విధానం ముఖ్యంగా శాంతిపూర్వక కృషిలో మూలవిధానం మీ ఆమోదం పొందిందని తెలుసుకోడం చాలా సంతోషదాయకమవుతున్నది మహత్తర మైన తన లక్ష్యసాధనలో మీ సహాయ సంపత్తి లభించడం మాకు ఎంతైనా చాలా సంతోషం కలిగిస్తున్నది' అని అధ్యక్షుడు అన్నారు

యుగోస్లావియా రాయబారి తన అవనాళ్ల ప్రశంసను పునరుచ్చరిస్తూ ఇలా అన్నారు "భారతీయులు తమ రాజకీయ, ఆర్థిక వైజ్ఞానికాభివృద్ధికి చేస్తున్న కృషిని యుగోస్లావియా ప్రజలు శ్రద్ధగా పరికిస్తున్నారు యుగోస్లావియాగూడా ఈ ఆశయాలతో పని చేస్తూ వుండడంవల్ల భారతీయుల విజయము మాకు సంతోషకారణమవుతున్నది మన పురాతన దేశాలు మూరుగునాపున్నప్పటికీ వన్నిహితం కావాలనే వాంఛ, ఒండొరులను తెలుసుకోవాలనే జాంఛ ఉభయులకు గాఢంగా అవశేషంవున్నది. శాశ్వతమైన మిత్రత్వానికి ఇది దృఢమైన ప్రాతిపదిక అని నాఅభిప్రాయము

'అంతర్జాతీయ శాంతికి, సత్యసహకారమూ దేశంగూడా కలిసంచనలేకుండా కృషి చేస్తూ వుండడంవల్ల యిందుకు భారతదేశం చేస్తున్న కృషి మాకు చాలా సంతోషకారణ మవుతున్నది"

అల్జీర్స్‌లో విప్లవ కారుల విజృంభణ

ఆరిస్ పట్టణ ఆక్రమణ

అల్జీర్స్ నవంబరు 4 వేయిమంది పాయుధులైన ఫ్రెంచి వ్యతిరేక విప్లవకారులు నేడు రూర్స్ ప్రాంతపు పరిపాలనా కేంద్రమైన ఆరిస్ పట్టణాన్ని వశపరచు కున్నారు పట్టణంలోవున్న 200 మంది యూరపియన్లు అతికష్టం మీద విప్లవకారుల వలయాన్ని ఛేదించుకుని బయటపడి పారిపోయారు

ఈ ప్రాంతమంతటా తిరుగుబాటుపరిస్థితు లేర్పడినవని ఫ్రెంచి యుద్ధశాఖ కార్యదర్శి నిన్న తన్నుకున్నాడు విప్లవకారుల వద్ద ఆటోమాటిక్ ఆయుధాలు ప్రహారయంత్రాలు ముప్పుగ వని వున్నవట వీటితో కాకపోకలు విచ్ఛేదంచేసి వేయగలుగు తున్నారు

అల్జీరియాలో పెద్ద ఎత్తున అరెస్టులు

అల్జీర్స్ నవంబరు 8 సోమవారం నాడు దేశవ్యాప్తంగా విజృంభించిన విధ్వంసకతత్వాలపట్ల ఫ్రెంచి అధికారులు జాతీయ కమ్యూనిస్టు, లేబర్ యూనియన్ నాయకులను అరెస్టుచేసినట్లు వేడిక్కడ వెల్లడింపబడ్డది జాతీయ ప్రజాస్వామిక స్వేచ్ఛాపంథా కార్యదర్శి ముల్లామెర్బా ప్రభృతులు అరెస్టయిన వారిలో ఉన్నారు

గడచిన 24 గంటల్లోనూ కార్యకర్తలు లేవి జరగలేదుకాని, కాబ్లాసు దక్షిణంగా ఓరెస్ కొండల్లో క్లిష్టపరిస్థితి ఏర్పడుతున్నదని తెలుస్తున్నది ఆ ప్రాంతం దాదాపుగా తిరుగుబాటు చేసినస్థితిలోకి వచ్చిందని ఫ్రెంచియుద్ధమంత్రి పేలిలర్ ప్రాంతాలను చూసి వచ్చి వేడిక్కడివెల్లడించారు ఆప్రాంత మార్గాలను వశపరుచుకున్న ఆల్జీరియనులకు తోడ్పడేందుకు ట్యునీషియా నుంచి యూనిఫారంలు వేసుకున్న 250 మంది లారీలలో వచ్చారనీ, ఆల్జీరియన్ తిరుగుబాటు దార్ల దగర మరకపాకులు, రేడియోలు ఉన్నవనీ ఆయన తెలియజేశారు (రాయిటర్)

క్రిక్కిరిసిన థియేటర్లలో
ఇప్పుడు ప్రదర్శింపబడుతున్నది
కుతుకి కుతూ తర పాలాభిక గాథ

శివ-కన్య

• విదూషరాయ్
• త్రిరోక్ కపూర్
ఇతరులు

3 వ వారం
మెజెస్టిక్ • బెంగుళూరు సిటీ
కామాక్ష • గుంటూరు
శేషమహల్ • విజయవాడ

2 - వ వారం
జయ • రాజమండ్రి
రంజిత్ • మైసూరు
కాళేశ్వర • తెనాలి

8 - వ వారం
జగన్ • హైదరాబాద్

త్వరలో మీ వూరి థియేటరులో

CHIT TENDER NOTICE
Sealed tenders will be received by the Executive Engineer Special Division P. W D Vijayanagaram at his office at Vijayanagaram for the following works, relating to the "Vegavathi Anicut Scheme at Karrivalasa in Salur taluk up to 4 P M on 6th Dec. 1954
Name of work
1. Constructing an anicut across Vegavathi in Srikakulam District
Approx. value of work Rs, 4,00,000
Earnest money Rs 10,000
2 Tender schedules and connected documents may be obtained from the office of the Executive Engineer, Special Division, Vijayanagaram during office hours on any working day from 22nd Nov 1954 on payment of Rs 5—1—3 (including sales tax) per each set not refundable
3 Form of contract K2.
Further particulars may be got from the Executive Engineer, Special division, Vijayanagaram
(Sd) R. Sivasubrahmanyam PWD
Superintending Engineer
Dowlaishwaram Circle

దక్షిణ రైల్వే

దక్షిణరైల్వేలో కంప్లైయింట్లు అర్జన్సీ పేపర్

విద్యుత్ జనరల్ మేనేజరు (అకౌంట్స్) వారి తరఫున కంట్రోల్ అకౌంట్స్ విభాగం రైల్వేలో ఒక కంప్లైయింట్లు అర్జన్సీపేపర్ పని చేయుచున్నది కాబట్టి కంప్లైయింట్లన్నియు యిటి మెండలు జనరల్ మేనేజరు (కంప్లైయింట్స్) దక్షిణరైల్వే, మద్రాసు-8 వారికి పంపవలెను ప్రతి కంప్లైయింటును జాగ్రత్తగా పరిశీలించబడును

ప్రతి స్టేషనులోను, పోర్టు ఏజెన్సీ లలోను, పోస్టు ఆఫీసులలోను, మేజరు సూపర్నెంటెండెంటులలోను, పార్సిల్సు ఆఫీసులలోను, మరియు ఈ రైల్వేలో కొన్ని ప్రధానమైన రైళ్లలో పనిచేయు గార్డులవద్దను కంప్లైయింటు పుస్తకములు వుంచబడి యున్నవి.

ముఖ్యమైన రైళ్లు యేవనగా:—
మద్రాసు-బొంబాయి మెయిలు
మద్రాసు-కలకత్తా మెయిలు
మద్రాసు బొంబాయి ఎక్స్ప్రెస్
మద్రాసు-ఢిల్లీ గ్రాండ్ ట్రంక్ ఎక్స్ప్రెస్
మద్రాసు-మంగుళూరు ఎక్స్ప్రెస్
మద్రాసు-మెట్టుపాళియం ఎక్స్ప్రెస్
మద్రాసు-కొచ్చిన్ ఎక్స్ప్రెస్
మద్రాసు-ధనుష్కోడి ఎక్స్ప్రెస్
మద్రాసు కోత్తిగూడెం ఎక్స్ప్రెస్
మద్రాసు-తిరువేండ్రము ఎక్స్ప్రెస్
మద్రాసు-తిరునల్వేలి ఎక్స్ప్రెస్
మద్రాసు-ధనుష్కోడి పాసింజరు
మద్రాసు-తిరువేండ్రము పాసింజరు
మద్రాసు మెంగోట పాసింజరు
మద్రాసు విరుద్ధనగర్ పాసింజరు
బెంగుళూరు పూనా మెయిల్
బెంగుళూరు-మైసూరు మెయిల్
మంచిలీపట్నం కర్నూలు ఎక్స్ప్రెస్
బెంగుళూరు-పూనా ఎక్స్ప్రెస్
బెంగుళూరు-మైసూరు ఎక్స్ప్రెస్
హుబ్లి పూనా ఎక్స్ప్రెస్
అవసరమని తోచిన, ప్రయాణీకులు ఈ పుస్తకములలో తమ కంప్లైయింట్లు వ్రాయవచ్చును. ఇలాంటి పుస్తకాలు స్టేషనుల్లోను, రిజర్వేషన్ ఆఫీసులలోను, పోస్టు ఆఫీస

ఇది సంజీవరెడ్డిగారి ప్రభుత్వమే
అసెంబ్లీలో శ్రీ నాగిరెడ్డి గారి ఉద్ఘాటన

శ్రీ సంజీవరెడ్డిగారి అభిశేషణ

కర్నూలు, నవంబరు 8: ఇది సంజీవరెడ్డిగారి ప్రభుత్వమే అని శాసనసభ ప్రతిపక్ష నాయకుడు యివాళ అసెంబ్లీలో తమ గంటసేపు ఉపన్యాసంలో పదే పదే అన్నారు. ఇందుకు ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు అభిశేషణ తెలుపుతూ ముఖ్యమంత్రిని నేను గాదు ప్రకాశం గారు అని చెప్పారు. ఉపన్యాసంలో ఒక్కసారి మాత్రం శ్రీ నాగిరెడ్డిగారు శాసనసభా నాయకుడుగా సంజీవరెడ్డిగారిని ప్రస్తావించారు.

సంజీవరెడ్డిగారి అభిశేషణకు శ్రీ నాగిరెడ్డిగారు సమాధానం చెబుతూ, సభానాయకత్వాన్ని ప్రకాశంగారివద్ద నుండి సంజీవరెడ్డిగారు తీసుకొనడం బట్టి తాను చెప్పినది నిజమేనని స్పష్టమైంది అని అన్నారు.

ఆ తరువాత కొంతసేపటికి తరు ఉపన్యాసంలో, మంత్రుల అందరూ హోజ్ రైస్ సభలో ఉపన్యాసం గురించి నాగిరెడ్డిగారు ప్రస్తావించగా ప్రకాశం గారు నేను హాజరు కాలేదు అని అన్నారు.

శ్రీ నాగిరెడ్డి మీ కన్నా ఎక్కువ అధికారాలు గలిగిన మంత్రే హాజరైనారు.

శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రి సభలో ఉన్నప్పుడు నేను ఆయనకన్నా కొన్నవారమని అనడం సభ్యంగాదు

శ్రీ నాగిరెడ్డి: అసలు నిజమయిన ముఖ్యమంత్రి కన్నా ఎక్కువ అధికారాలుగల వ్యక్తి శ్రీ సంజీవరెడ్డి అని నా అభిప్రాయం ఆ అభిప్రాయాన్ని మార్చుకోవడి లేదు.

ఆ సమయంలో అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ స్పీకరు శ్రీ పసల సూర్యనారాయణరావుగారు, ముఖ్యమంత్రి సభలో ఉండగా పదే పదే అనుట అనడం సభ్యంగాదు అని అన్నారు.

విదేశీ సహాయం: వాణిజ్యమంత్రి వివరణ

(1 వ పేజీ తరువాయి)

విస్తున్నారని, ఈ సహాయాన్ని గ్రామాలు గానక్కన్న, అప్పులుగా పుచ్చుకోవడమే యోగ్యమనే తమ ప్రభుత్వం కూడా భావిస్తున్నదని శ్రీ కృష్ణమాచారి అన్నారు ఈ సంగతిని అమెరికావారు గ్రహించారో, లేదో, గాని, వారు మాకు గోధుమసహాయం చేస్తామన్నప్పుడు మా ప్రధానమంత్రి ఆ సహాయాన్ని దానంగా ఇవ్వవద్దని, అప్పుగా మాత్రమే ఇవ్వవలసిందని విన్నవించగూడా చేసివున్నారు ఇందువల్ల దాతకు, ఎతిగ్రహీతకు కూడా సుఖం వుంటుంది ఇందులో ఒకరు ఇస్తున్నట్లు, ఇంకొకరు పుచ్చుకుంటున్నట్లు వుండరాదు దాత ప్రతిగృహీతృభావం వుండదు ఇక సాంకేతిక సహాయం పేరుమీదుగా జరుగుతున్న సహాయంవుంది. ఇదో పెద్దకుంభకోణం బల్లురు సాంకేతికులువస్తే, అందులో ఒక్కడు మంచివాడు, రెండోవాడు అంతకన్నా తక్కువ, తక్కిన ఇద్దరు పనికి బదుద్దాయిలు ఈ వ్యవహారం ఇట్లా వున్నందువల్ల, ఈ సహాయాన్ని గూర్చి కొంచెం సంకోచించవలసిన అవసరం ఇండియా కు కల్గుతున్నది సమితిద్వారా జరుగుతున్న సాంకేతిక సహాయమూ ఇట్లాగే ఏడుస్తున్నది ఇతర దేశాల సహాయాలు ఇట్లాగే అఘోరిస్తువని. ఏదో ఒక దేశాన్నుంచి ఎవడో ఒకణ్ణి పిలవడం, వాడికి సాంకేతిక విద్యదం ఒకటి కల్పించి ఇతర దేశాలమీద రుద్దడం ఇట్లా జరుగుతోంది ఈ వ్యవహారం అంతా

రష్యావారు ఇస్తామంటున్న సాంకేతిక సహాయాన్ని గూర్చి మాట్లాడుతూ ఇండియా అంతర్జాతీయ దృక్పథంగల దేశం అని, అందువల్ల ఇట్టి సహాయం ఎక్కడనుంచి వచ్చినా గ్రహిస్తుందని, అయితే ఈ సహాయానికి వెనక మరకులు మా త్రం ఏ మీ వు ం డ వా డ ని శ్రీకృష్ణ మా చా రి అన్నారు రష్యా మాకు సాంకేతిక సహాయం చేస్తామంటుంది, ఆ సహాయం కోసం వున్నదని మాకు తోస్తుంది మేము ఆ సహాయాన్ని స్వీకరిస్తాం ఇక ఈ స్వీకరించడం గూడా పరిమితి ద్వారానే జరుగుతుంది అందుకు రష్యా అంగీకరించింది అన్నారు

అదికాక రష్యానుంచి ఇట్టి సహాయాన్ని పొందగల్గడంలో ఒక అవరోధం గూడా వుంది రష్యా తన సాంకేతికసైపుణ్యాన్ని తానే పాటించింది. ఒకప్పుడు ఆ దేశానికి చేర్పించేదేమో లేదు ఇట్టి స్వయంసిద్ధమైన దేశంనుండి సహాయం వస్తోందంటే ఇండియాలో ప్రతిఒక్క వ్యక్తి పంతొమ్మిదాడు ఎందుచేతనంటే తన దేశం గూడా అట్లా స్వయం సిద్ధిని పొందాలని అతని ఆశయం ఈ పారిశ్రామిక వ్యవహారాలలో మామార్గాన్నే మేము అనుసరిస్తాం టోటలిటేరియన్ పద్ధతులు మాకు అక్కర్లేదు అమెరికన్ పద్ధతులు అక్కర్లేదు

'సాగు చేసుకొనేవానికే భూమి నిలుస్తుంది'

లూర్డియా, నవంబరు 8 ముందుగా భూమిని సాగుచేసుకొనే వాడికే దానిని నిలుపుకోగలుగుతాడనీ ఆశ్చర్యపరిశోధకులు తమధ్య ఒకటోట మాట్లాడుతూ అన్నారు

"నాయకులలో కొందరి ప్రవర్తన గందరగోళం తెచ్చిపెట్టింది"
ప్రజాసోషలిస్టుపార్టీ వర్తమాన స్థితిపై ఆచార్య కృపలానీ విశదీకరణ

కలకత్తా, నవంబరు 8: "ప్రజాసోషలిస్టుపార్టీని ప్రభుత్వంలో చేరవలసిందని అడగటమంటూ వస్తే అప్పుడు దాని నుంచి చెడ్డలనుబట్టి ఆలోచిస్తాము" అని ఆచార్య కృపలానీ అన్నారు

కృపలానీ ఇవ్వాళ ఇక్కడ పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రభుత్వంలో ఒక భాగమే అయివుంటుం దన్నారు. "ఇంగ్లాండులో వలెనే ఇక్కడకూడా ప్రతిపక్షం లేకుండా ప్రభుత్వం పరిపూర్ణం కాజాలదు కనుక, మా పక్షం ప్రతిపక్షమయినప్పటికీ ప్రభుత్వంలో సహకరించవలసిన సందర్భాలు కలుగుతూ వుంటాయి. రైల్వే అవినీతి దర్యాప్తుసంఘంలో సభ్యుడుగా వుండటానికి నేను అంగీకరించడం అటువంటి వాటిల్లోకి వస్తుంది అట్లా అన్నంత మాత్రాన మా పార్టీని ప్రభుత్వంలో చేరమంటే మరే పంటుందనుకోరాదు కొన్నాళ్ళక్రితం మా పార్టీ ప్రభుత్వంలో చేరటానికి నెహ్రూకు కొన్ని షరతులు తెలియచేసింది అప్పుడు ఆయన పంకీర్ణ ప్రభుత్వానికి తెరుగం రాలేదన్నారు ఇప్పుడు ప్రభుత్వంలో చేరమని మమ్మల్ని అడగటం జరిగితే, దాని నుంచి చెడ్డల్ని బట్టి ఆలోచిస్తాము" అని ఆయన అన్నారు

ప్రజాసోషలిస్టు పార్టీ కాంగ్రెసులో కలిసిపోతుందాని అడగ్గా, తమ పార్టీలో అట్లా అనుకొంటున్నవారున్నట్లు తమకు తెలియదన్నారు ప్రధానమంత్రి అంటే అభిమానం వున్నవారు తమ పార్టీలో చాలామంది వున్నమాట నిజమేనని, ఎందుచేతంటే, స్వాతంత్ర్య పోరాటంలో అందరం వరసనిలబడి పోరాడారనీ రాజకీయాలకు సంబంధించినంతవరకూ వారు ప్రధానితో భేదిస్తున్నారనీ కాకపోతే కాంగ్రెసులోనే వుండిపోయే వారనీకూడా అన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీలో కొనసాగే విభేదాలు, వివాదాలు మూలంగా జరగబోయేవి జరిగే మహాసభలో పార్టీ చీలికకైపోయే అవకాశం వున్నదా అని అడగ్గా, వున్నదని తాను అనుకోవటం లేదన్నారు. వివాదాలు వున్నమాట నిజమేకాని అవి ఆదర్శాలకు సంబంధించినవి కావనీ, నిజానికి ఆదర్శ సంబంధమైన విభేదాలేమీ లేవనీ, ఒక నాయకుడు చేసినదానిని మరొకనాయకుడు బహిరంగంగా విమర్శించటం, అధిక సంఖ్యాకుల నిర్ణయాన్ని తృణీకరించటం మొదలైనవి పార్టీలోనూ, బయటకూడా గందరగోళం కలిగిస్తున్నమాటమాత్రం నిజమేనని అన్నారు అయితే అట్లా చేసే వారిని ఏమిచేయాలని అడగ్గా, క్రమశిక్షణ నిబంధనలనుగురించి ప్రస్తావించి, కాని వాటి ని ఉపయోగించవలసిన అవసరం కలుగుతుందనుకోవన్నారు

తిరుగుబాటు లో పాలేను కాల్పుల సంవత్సరం లో మంత్రివరం రాజీనామా నివ్వాలని ఒక చెంపకొట్టుతూ, మరోచెంప మంత్రివర్గమే ఒక విచారణ సంఘాన్ని నియమించటం విరుద్ధంగావున్నదనీ, అసలు ఈ పోలీసు కాల్పుల విషయాన్ని తనూ విచారించటానికి తాను ఏర్పాటు చేసిన సంఘం నివేదికకై తాను వేచి వున్నారనీకూడా కృపలానీ అన్నారు

తిరుకొచ్చి ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు

ఎర్నాకులం, నవంబరు 8: తిరుకొచ్చిలో ప్రజాసోషలిస్టుపార్టీ మంత్రివర్గం వుండటం ప్రజలకూ, రాష్ట్రానికి ప్రయోజనంగా వున్నదాన్నా కూడా తమపార్టీ ఆ మంత్రివర్గానికి మద్దతుగా నేవుంటుందని ఈ రాష్ట్రశాసనసభ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోవిందమీనన్ అన్నట్లు తెలిసింది

కొచ్చిన చేరి అసెంబ్లీ ఈ రాష్ట్రంలోని వివిధవర్గాలవారి నాయకుల సమావేశం లోమాట్లాడుతూ, ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతు నివ్వటం విరమించుకోవలసినఅవసరం ఏమీ కలగలేదన్నారట

ఒక ప్రభుత్వంయొక్క కీర్తిప్రతిష్ఠలను ఆకేడుమూపాల పనినిబట్టే నిర్ణయించరాదనీ, కాబట్టి సభలో కాంగ్రెస్ అధికసంఖ్యగల ఏకైక పక్షం కనుక ఎప్పుడు కావాలనుకొంటే అప్పుడు మంత్రివర్గాన్ని పడగొట్టగలదనీ కూడా ఆయనఅన్నారట

సమావేశానంతరం సమావేశ కర్త ఒక దీర్ఘ ప్రకటనను జారీచేశారు. అందులో, ప్రజాసోషలిస్టుపార్టీ ప్రభుత్వం తాను పిర్యే నాయకత్వన ఈ మార్చిలో ఏర్పడినప్పుడు ప్రజలలో చాలా ఉత్సాహాన్ని కలిగించిందికాని, ఇటీవల తన చర్యలవల్ల ఆ అభిప్రాయాన్ని తీసివేసిందనీ, అసలీ ప్రభుత్వం ఏ సమస్యలనైనా నిష్పాక్షికంగా పరిష్కరించగలదా అన్న అనుమానాలు సమాజంలో కలిగించిందనీ వుంది

"అర్థరహితం"

చైనా ఎర్రటోపిగూర్చి నెహ్రూ ప్రకటనపై కృపలానీ వ్యాఖ్య

కలకత్తా, నవంబరు 81 తన చైనా పర్యటనను చరిత్రాత్మకమైన సంఘటనగా నెహ్రూ వర్ణించుకోవడంలో అర్థం ఏమీ కనుపించడం లేదని ఆచార్య కృపలానీ నేడు యిరుట నిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు

చైనా ప్రధాని శ్రీ ఎన్ లై మన దేశం వచ్చినప్పుడు అది చారిత్రాత్మక మైనదిగా చైనా ప్రజలు, ప్రభుత్వమూ పరిగణించలేదు అటువంటప్పుడు మన ప్రధాని చైనా వెళ్ళితే, దానిని చారిత్రాత్మక మైనదిగా ఎందుకు వర్ణించాలి?" అని ప్రశ్నించారు

సహజీవనం గురించి ప్రస్తావిస్తూ "విధ్వంసక చర్యలు ప్రభుత్వాలను పడగొట్టడం, మున్నగు అంతరంగిక కల్లోలాలను చారితీసే విధంగా వివిధ జాతులు తమకను సిద్ధాంతాలను ప్రచారం చేస్తున్నప్పుడు సహజీవనం కష్టం" అన్నారు

ఆగ్నేయాసియా వ్యవహారాన్ని గూర్చి ప్రశ్నించగా, యుద్ధానికి సిద్ధం కావడానికి కొన్ని జాతులు సమావేశ మయ్యాయని కృపలానీ సమాధానం ఇచ్చారు

"మరైతే ఇంతకూ భారత విదేశాంగ విధానం గూర్చి మీ అభిప్రాయం ఏమిటి?" అని అడిగా "మన పంగ లేదో మనం చూసుకోవాలి అంటే నడిగట్టుకు కూర్చోవడం కాదు శాంతియుత సహకారానికి సంసిద్ధులైన వారందరితోను సహకారం నెరపడమే ఆశయం" అన్నారు

నెహ్రూ అంటున్న "సహజీవనం" అనే పదానికి అర్థం తమకు తెలియడం లేదని చెప్పారు. — యు పి ఐ

నల్లేరుమీద నడకే

(1 వ పేజీ తరువాయి)

ఆయన యిలా చెప్పారు. ఆంధ్ర శాసన సభలోని ప్రతిపక్షం, మధ్యప్రదేశ్ శాసనసభలోని ప్రతిపక్షాన్ని అనుసరిస్తున్నారు మధ్యప్రదేశ్ శాసనసభ ప్రతిపక్షం వారు, పోటింగు బలం అడ్డే లేకపోయినా, ప్రతి శాసన సభ సమావేశంలోనూ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడం అది ఓడిపోవడం పరిపాటి అయింది

ఆంధ్ర శాసనసభలోని 140 మంది లోనూ 74 మంది ప్రభుత్వానికి అనుకూలంగానూ, 65 మంది ప్రతిపక్షానికి అనుకూలంగానూ వోటు వేస్తారని అనుకోవచ్చు నిన్న ధన్యవాదతీర్మానంపైశాసనసభలో జరిగిన వోటింగులో ఆయాపార్టీల తరఫున యీ దిగువ వివరించిన ప్రకారం ఓట్లుపడినవి

ప్రభుత్వానికి 67 (కాంగ్రెసు 47 ప్రజాపార్టి 6 కె ఎం పి 1 రాయలసీమ స్వతంత్ర 1 విశాఖపట్నం స్వతంత్ర 4 ప్రజాసోషలిస్టుపార్టీ 1 షెడ్యూల్డ్ 1 ఏపార్టీలోనో చేరని స్వతంత్రులు 6 గురు) ప్రతిపక్షానికి 61 (కమ్యూనిస్టు 40 పి. ఎస్ పి 7 కె ఎల్ పి 7 ఐక్య ప్రజాఉద్యమం కమ్యూనిస్టు 9 స్వతంత్ర 1 షెడ్యూల్డ్ 1 గైరుహాజరు 11 (కాంగ్రెసు 2, కె ఎల్ పి 3 రాయలసీమ స్వతంత్ర 8, పి ఎస్ పి 1 ప్రజాపార్టీ 1 కమ్యూనిస్టు స్వతంత్ర 1 ఎవరితో నూ చేరని స్వతంత్ర 1)

తూర్పు కృష్ణాలో కాంగ్రెసు ప్రతినిధులు

పోటీ లేకుండా నల్లురి ఎన్నిక

బందరు, నవంబరు 1: ఈ క్రింది అఖిలభారత కాంగ్రెసు ప్రతినిధి నియోజకవర్గాలలో ఆక్షేపణలేని నామినేషన్ పత్రం ఒక్కొక్కటే ఉండటంవల్ల అభ్యర్థులు ఎన్నికైనట్లు ఎన్నికోద్యోగి కె రాధాకృష్ణ రెడ్డిగారు ప్రకటించారు.

దుల్లపల్లి-తుమ్మల వెంకటకృష్ణారావు దివిసీమ-ముండలి వెంకటకృష్ణారావు ముత్యేశ్వరం పిన్నింటి పమశేశ్వరరావు కైకలూరు—పదుపు నరసింహమూర్తి గారలు

చిత్తూరుజిలాలో కాంగ్రెసు ప్రతినిధుల ఎన్నిక

చిత్తూరు, అక్టోబరు 81 తూర్పుజిల్లాకు ప్రత్యేకింపబడిన కాంగ్రెసు ప్రతినిధి స్థానములకు పదమూడింటికి, మొన్న నిన్న ఎన్నికలు జరిగాయి. 12 స్థానములకు పోటీ లేనందున వారు ఎన్నికైనట్లు ఎన్నికోద్యోగి ప్రకటించారు.

ఎన్నికైన ప్రతినిధులు

శ్రీయుతులు డి శ్రీనివాస అయ్యంగారు (చిత్తూరు) కె వెంకటకృష్ణయ్యగారు (పలమనేరు) డి రామబ్రహ్మంగారు (కుప్పం) ఓలేటి కృష్ణయ్యగారు (మదనపల్లి) జి ఎస్ వెంకటసుబ్బారెడ్డిగారు (ఘట్టు) ఒ వెంకటరత్నంగారు (పీలేరు) జి కె జి ఎస్ ఆర్ శాస్త్రిగారు (కాళహస్తి) వి దొరస్వామిచెట్టిగారు (తిరుత్తణి) ఆర్ వాదమునిరెడ్డిగారు (తిరుపతి రేణిగుంట) ఎం అనంతశయనం అయ్యంగారు (పాకాల పలమనేరు) శ్రీ రామారావుగారు (పుత్తూరు నగరి) ఎన్ వి కెంకటరాయవాయుడుగారు (పల్లిపట్టు, రామకృష్ణరాజుపేట, కార్వేటినగరం, పాతకుంట నియోజకవర్గంలో మాత్రం పోటీ ఉన్నది (పేజీ 3)

యానాంలో అధికార పరివర్తనోత్సవం

కాకినాడ, నవంబరు 8 తూర్పు గోదావరిలో ఉన్న ఫ్రెంచి వలస యానాంలో అధికార పరివర్తనోత్సవం ఉత్సాహంతో జరుపబడింది. క్రొత్త పరిపాలకుడు శ్రీ పేద బోలీను బందరం స్వీకరించారు. భారతీయాతీయ పతాకను ఆవిష్కరించి ఆయన పండితనెహ్రూగారు, రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ గారలు పంపించిన సందేశాలను చదివి వినిపించారు తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు పోలీసు సూపరింటెండెంటు, యితర ఉద్యోగులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు

పాఠశాలా విద్యార్థులు ఊరేగింపు జరిపారు యానాంప్రజలు గత జూన్ 18 వ తేదీన ఫ్రెంచి పాలనముంచి విముక్తి పొందించారు. (స్వ వి)

విలీనీకరణ సంఘం రద్దు

యానాం, నవంబరు 1 1952-లో ఎవరుండురుకు సభ్యులతో శ్రీ కొమ్మేని పరుసురాంగారి నాయకత్వన స్థాపించబడిన యానాం విలీనీకరణ సంఘం మొన్న జరిగిన రద్దు అయిపోయింది ఈ సంఘంవారు విలీనీకరణలో సర్వవిధాల పొసుభూతి చూపిన శ్రీ పండిత నెహ్రూకి, భారత కాన్సులు జనరల్ శ్రీ శంభల్ సింగుకూ కృతజ్ఞతలు తెలుపుతూ ఆంధ్రరాష్ట్రంతో సంబంధం పెట్టుకొని పనిచేయాలని విన్నవించారు

జనగాం ప్రమాదంలో మరణించిన 55 గ్రుడ్డు సంగతి ఇంకా తెలియలేదు
శవాల ఫోటోలు, దొరికిన అస్తి హైద్రాబాద్ పోలీసులవద్ద పదిలంగా వున్నవి

హైదరాబాదు నవంబరు 8 జనగాం రైలు ప్రమాద నిమిత్తంలో 58 మంది శవాలు ఇంకా గుర్తింపబడ వేలేదు వారి శవాల తాలూకు ఫోటోలు, అస్థికలు, పాడుపడ్డ హైదరాబాదు ప్రభుత్వంవారు పోలీసు కైస్తులో ఒక పోలీసుదండు పదిల పరిచారు

ప్రమాదానం తరం మొత్తం 140 శవాలు దొరికాయి అందులో చాలా జాతివి వారి బంధువులూ అక్కడా మిత్రులూ గుర్తించారు వీరి శవాల విషయం అంతు చిక్కనేలేదు అవి ఎవరి వయిందీ జాతులు తెలియలేదు రోజుల తరబడి అట్లే ఉండి పుల్లిపోయి కంపు కొట్టడం ప్రారంభించినందు వల్ల వాటిని యథావిధిగా దహనం చేశారు అందులో మాకు గుర్తించబడ్డ కొందరివి వాటిని మాత్రం పాతి పెట్టారు వీటి అన్నిటి అస్థికలూ వేరువేరు గుట్టి పాత్రలలో పదిలం చేశారు

ఈశవాల తాలూకు ఫోటోలను హైదరాబాదు ప్రభుత్వంవారు ఆ జిల్లాలోని గోదావరి తీరాలలోనూ ప్యాసుదాన్లు ఎవరైందీ తెలియకుండా ఉండిపోయిన అస్తిపాదులు-నగలూ, గడియారాలూ, గుడ్డలూ, తుత్తకాలూ, చదువులూ, పాదరక్షలూ, ఇంకా ఇతర అనంతాన్యకైనా వస్తువులు బంధువుల సమాచారం కోసం జిల్లాలో తెలపాదానికి పెట్టారు కనకనక తమ కనకం రోజుల్లోనూ ఇందులో రెండుశవాలు (ఫోటోలు) మాత్రం గుర్తింపబడ్డాయి వాటి తాలూకు అస్థికలను వారివారు తీసుకు వెళ్లారు

ధ్వంసమై, చిందరవందరగా శూన్య తాలుగుట్టుల్లో రెండుమాత్రం మాత్రమే అశ్చర్యకరంగా ఉండిపోయాయి ఒక పెద్దగుట్టుపట్టం కించిత్తుగా కాల్చి వేసినందుకా ఉండిపోయింది ఒకటేలిలం గ్రంథం కనీసం ఒక్క ముక్కయినా చినిగిపోకుండా మిగిలిపోయింది

రాష్ట్ర హోంమంత్రి చింతు గారు తమ ఉపమంత్రితో వచ్చి, జాతి దురంతస్మృతి చిహ్నాలను భద్రపరచిన [illegible] (రాయిటర్)

కాంగ్రెస్ దిగువసభను కైవశంచేసుకున్న డెమోక్రాట్ పక్ష సహకారానికి ఐసెన్ హోవర్ అభ్యర్థన

వాషింగ్టన్, నవంబర్ 4: కాంగ్రెస్ ప్రజాప్రతినిధి సభలో మెజారిటీ సంపాదించిన డెమోక్రాట్ పార్టీ నాయకులు కొత్త కాంగ్రెస్ కార్యక్రమం విషయంలో సంప్రదించటానికి ఆహ్వానిస్తానని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ నిన్న ప్రకటించారు

ఎన్నికల ఫలితాలు తనకు ఎంతో ఆశ్చర్యం కలిగించిందని ఆయన అన్నారు ప్రజాసభలో తమ పార్టీబలం పోయినప్పటికీ తన కార్యక్రమాన్నే అమలు జరపటానికి ప్రయత్నిస్తానని ఆయన అన్నారు

డెమోక్రాట్ గెలుపువల్ల ఐసెన్‌హోవర్ విదేశాంగ విధానం ఏమీమారదని లండన్, వాషింగ్టన్‌ల రాజకీయ వర్గాలు భావిస్తున్నారు అయితే ఒక్కటిమాత్రం ఉంటుంది ఇంక మీదట, తన దూరప్రాచ్య విధానాన్ని నిర్ణయించుకొనటంలో ఐసెన్‌హోవర్ ఆడుగడుక్కీ రిపబ్లికన్ పార్టీ నాయకుల సలహాదారులకే ఎదురుచూడవలసి వస్తుందని మాత్రం చెప్పవచ్చునని కాబట్టి భావిస్తున్నారు. యూరపులలో అనుసరించే విధానానికి డెమోక్రాట్‌ల ఆమోదం ఉండితీరే ఉన్నది.

డెమోక్రాట్ అను ఎన్నుకుంటే, ప్రభుత్వానికీ, కాంగ్రెసుకూ మధ్య 'ప్రచ్ఛన్న యుద్ధం' రాగలదని ఎన్నికల ప్రచారంలో తాము చెప్పిన హెచ్చరికలను గురించి ఆయన్ను విలేఖరులు ప్రశ్నించగా, తన ఉద్దేశాన్ని సూచించటానికి అంత ఘాటయిన మాట వాడటం పొరబాటే అయిందని అన్నారు

గవర్నర్ల ఎన్నికల్లో డెమోక్రాట్ల ఆధిక్యత

ఇంతవరకూ తెలిసినఫలితాలను పట్టి మొత్తం 48 రాష్ట్రాల్లోనూ 26 రాష్ట్ర గవర్నర్ పదవులకు డెమోక్రాట్లే ఎన్నిక కాగలరని తెలుస్తున్నది వాళ్లి పదవికి అటు రిపబ్లిక్ స్థానాలను కొత్తగా చేకపరుచుకున్నారు

ఇప్పటికంగ సెనేట్ అధిక్యతకోసం పోటీజరుగుతున్నది. నేటి మధ్యాహ్నం 2 45 కు సెనేట్ లో పార్టీల బలం ఈ విధంగా ఉన్నది రిపబ్లికన్లు 46, డెమోక్రాట్లు 47, స్వతంత్రులు 1, ఇంకా ఓరెగాన్, న్యూజెర్సీ నియోజకస్థానాల ఫలితాలు తెలియవలసి ఉన్నది

ప్రజాప్రతినిధి సభలో డెమోక్రాట్లు 280, రిపబ్లికన్లు 198 స్థానాలను సంపాదించారు ఇంకా 7 స్థానాల ఫలితాలు తెలియవలసి ఉన్నది.

1956 లో అధ్యక్షపదవిని కూడా తాము గెలవగలమనీ, ఐసెన్‌హోవర్ పోటీచేస్తే ఓడిపోతాడనీ డెమోక్రాట్లు పొంగిపోతున్నారు

హైనాన్ దగ్గర కూల్చిన బ్రిటిష్ విమానం
పరిహారానికి చైనా సమ్మతి

లండన్, నవంబరు 8 జూలై 26-వ తేదీన హైనాన్‌ద్వీపం దగ్గర చైనా ఫైటర్ విమానాలు కూల్చివేసిన బ్రిటిష్ ప్రయాణ విమానానికి పరిహారంగా 8,67,000 పౌన్లను చెల్లించటానికి చైనా అంగీకరించింది యీ అంశం నేడక్కడ అధికారికంగా ప్రకటించ [illegible] (రాయిటర్)

ఎవారూ ఎప్పుడూ రుచి చూడని చాలా మంచికాఫీ...

అ! అది మీ పిల్లలకు కాఫీ ఉపయోగాలు. ఇంపైన మనోహరమైన మనిషిచ్చుకు. ఎన్నో కప్పు కాఫీ యగుము. అందుకే, పిల్లలకు స్టేన్స్ ఎల్లో లేబిల్ ప్యూర్ కాఫీ కొంటారంటే అది మంచిపని. స్టేన్స్ లేబిల్ ప్యూర్ కాఫీ తాజాగా గాలి దొరకకుండా డబ్బాలో వేయబడి 1 పా, 8 పా 1 పా డబ్బాలలో దొరకును. వేరే ఒక చిట్కు కావాలంటే.

ది యునైటెడ్ కాఫీ సప్లై కంపెనీ లిమిటెడ్, కోయంబత్తూరు, దక్షిణ ఇండియా

Stanes
స్టేన్స్ ఎల్లో లేబిల్ ప్యూర్ కాఫీ
ఉపతి యొక్కరు కొనదగిన చక్కని కాఫీ

ఆదోని మనవా కర్నూలు జిల్లా డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్సు కాకర్ బ్రదర్సు (ప్రెసిడెన్సీ అండ్ వెస్ట్ కోస్ట్ సర్కిల్స్) కర్నూలు కెనరా ఏజంటు: శ్రీ ఎన్ పి పెద్ద మల్లకరణా మాన్యుఫాక్చరర్ ప్రతి విధి బకింగ్‌హాంపేట.

దినదినమునకు ఇంక మృదువైన టువంటియు, ఇంక మనోహరమైన నటువంటియునైన చర్మము

కేడిలోగూడు రెక్సోనాతో

ఈ అద్భుతమైన మార్పును మీరు తెచ్చుకొంటారు

రెక్సోనాయొక్క కేడిల్‌తోగూడుకొన్న సుగంధము మీ చర్మముమీద పెల్లగా రుద్ది తరువాత కడిగివేయండి మీ చర్మము దినదినమునకు ఇంక మృదువుగాను ఇంక పెత్తగాను అగుటను మీరు చూస్తారు. మరియు మీరు క్రొత్త ఆకర్షణను తెచ్చుకొంటారు

రెక్సోనా
ఇది ఒక్కటే కేడిల్‌తోగూడిన సబ్బు

★ చర్మమును పోషించేటటువంటియు, చర్మమును పెత్తగాచేయునటువంటియునైన మూలం ఒక ప్రత్యేక మిశ్రమమునకు రిజిస్టర్డ్ పేరు.

RP 122 X38 TL

వివేకముతో కొనండి!
విశిష్టమైనది కొనండి!
కిస్సాన్‌నే కొనండి
మిచెల్స్
ఆరంజి, లెమన్, గ్రేప్ ఫ్రూట్, స్క్వాషెస్, లెమన్ బార్లీ, లైమ్ కార్డియల్
కిస్సాన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
పోస్టు బాక్సు నెం. 107 బెంగుళూరు-1
అందరి డీలర్ల వద్ద లభించును

గంటల పంచాంగం

శ్రీముఖ సం॥ కార్తిక శు॥ నవమి 1954 నవం॥ నవంబరు 5 శుక్రవారం
శు॥ నవమి 18-44 భరణి 12-52 వర్జ్యం 19 49 ల 21-28 కు.
శు॥ నవమి నవంబరు 6 శనివారం శు॥ నవమి 18-16 కు 1 38 వర్జ్యం 20-1 ల 19-31 కు

ఆంధ్రపత్రిక
ఉదయమున దిన సరించిన నవరస యుక్తమగు నూతన నవలను ప్రకటించుటకు సిద్ధమగుచున్నది
నవలకర్త నవలాంకెర్లపాడు-(మహాకవి కథకుడు)
శ్రీముఖ సం॥ కార్తిక శు॥ నవమి
శుక్రవారం

రష్యా సాంకేతిక సహాయం

దేశంలో నిరుద్యోగంపోయి ప్రజల జీవన ప్రమాణం వృద్ధి కావాలంటే పరిశ్రమల అభివృద్ధి విస్తృతంగాను, సత్వరంగాను జరగాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ కృష్ణమాచారిగారు వెల్లడించిన అభిప్రాయంతో ఏకీభవించని వారుండరు. పరిశ్రమల అభివృద్ధిని సాధించడానికి వారు సూచించిన మార్గాలు కూడా ఉపయుక్తమైనవే. కాకపోతే స్వదేశీయ సంపదపై ప్రణాళిక ప్రధాన అస్త్రం పారిశ్రామికాభివృద్ధి అనీ ప్లానింగ్ కమిషన్ సభ్యులు స్పష్టం చేశారు. ఆ ప్రకారం ప్రణాళిక రచన సాగుతున్నది.

ప్రణాళిక రచన పూర్తికావడంతో ప్రణాళికను అమలు జరపడానికి కావలసిన సాధన సంపత్తి అభివృద్ధి. వ్యవసాయాభివృద్ధిని సాధించడంలో కంటే పారిశ్రామికాభివృద్ధిని సాధించడంలో విదేశాల సహాయం ఎక్కువగా కావలసి వుంటుంది. ఈ విషయానికి సంబంధించిన వివరాలను, భారతప్రభుత్వ విధానాన్ని శ్రీ కృష్ణమాచారిగారు వెల్లడించారు. భారతదేశం ఇప్పటికి దాదాపు అన్ని దేశాల సహాయాన్ని స్వీకరిస్తూనే వున్నది. కొలంబో పథకంక్రింద కామన్వెల్త్ రాజ్యాల సహాయాన్ని పొందుతున్నది. అమెరికా అధ్యక్షుని చతుర్థ సూత్రప్రణాళిక క్రింద అమెరికానుంచి ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని పొందుతున్నది. ఇతర దేశాలనుంచి సహాయాన్ని పొందడం విషయంలో భారతదేశానికి వివిధమైన ఆటంకాలేవీ లేవు. సహాయం స్వీకరించడంవల్ల భారత దేశం రష్యా కూటమిలో చేరిపోతున్నదనే దురభిప్రాయం ఒకటి ప్రబలుతున్నది. ఇది కేవలం దురభిప్రాయమే.

రష్యానుంచి భారత ప్రభుత్వం పొందే సాంకేతిక సహాయం కూడా మరియు సాంకేతిక సహాయ ప్రణాళిక నిబంధనలు అయినప్పుడు భారతదేశ విధానంలో మార్పు వీలవదని భావించడానికి అవకాశం లేదు. భారత పరిశ్రమల అభివృద్ధిని సాధించడంలో దేశ స్వాతంత్ర్యానికి భంగం కలిగించే ఏ విధమైన ఏర్పాట్లకూ భారత ప్రభుత్వం పన్నుపించదు.

భారతదేశంలో సాంకేతిక విద్యాభివృద్ధికి అవకాశాలేర్పడి సాంకేతిక ప్రవీణులు తయారయ్యే వరకూ విదేశీనిపుణులమీద ఆధారపడి వుండక తప్పదు. సాంకేతిక సహాయం భారతప్రభుత్వ షరతుల మీదనే లభించేటప్పుడు, అట్టి సహాయం అత్యావశ్యకమైనప్పుడు ఆ సహాయం లభించనుండగా తృణీకరించడం వివేకవంతం గాదు.

ఏటికొప్పాక కార్మికుల సమ్మె విరమణ

కర్నూలు, నవంబరు 4: ఏటికొప్పాక కార్మికుల సమ్మెను విరమించి పట్టు వారందరు తిరిగి పనిలో చేరుకున్నట్లు కార్మిక కమిషనరు బద్దమంచి తమకు వార్త వచ్చినట్లు ప్రజారోగ్య ప్రణాళికా శాఖల మంత్రి శ్రీ డి సంజీవయ్యగారు శ్రీ కె వి పద్మనాభరాజుగారితో చెప్పినట్లు తెలుస్తున్నది. శ్రీ పద్మనాభరాజుగారు ఏటికొప్పాక పంచదార ఫ్యాక్టరీ కార్మికులసమ్మెను గురించి మంత్రిగారిని కలుసుకున్నారు.

ఆయన ఉపముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారిని కలుసుకుని సమ్మె విరమించటం జరిగింది గనుక 144 సెక్షన్ తొలగించాలని, అరెస్టయిన కార్మికులను విడిచిపెట్టాలని కోరారు.

ఉపముఖ్యమంత్రి శ్రద్ధతో ఈ కోర్కెలను పరిశీలింపగలమని హామీ నిచ్చారు.

ఇండియాలో పశుసంపద అభివృద్ధి

గోకులాష్టమి సప్తాహప్రాధాన్యం

భారతీయులు జరుపుకొనే ఉత్సవాలలో గోకులాష్టమి చాలా ప్రధానమైన పండుగ. మతపరమైన కారణం, సాంస్కృతికంగానూ, సాంఘిక జీవితంగానూ మనకు ఇటీవల ఎంతో ప్రాముఖ్యం ఏర్పడింది. దేశం అంతటా ఈరోజున గోపూజకు ప్రాముఖ్యత ఏర్పడడానికి ప్రజలు తమ దీక్షను పునఃస్థిరం చేసుకోవలసిన రోజుగా. గోసంపదను పరిరక్షించడం, కొత్త రకపు గోజాతి అభివృద్ధి చేయడానికి ప్రజలు తమ దీక్షను పునఃస్థిరం చేసుకోవలసిన రోజుగా. గోసంపదను అభివృద్ధి చేయడానికి ప్రజలు తమ కార్యక్రమాలను నిర్వర్తించడానికి ఉత్తేజితులవుతారు. ఈ రోజు 150 కోట్ల కృతిమగర్భోత్పత్తి కార్యాలయాలు కూడా ఏర్పాటు చేయబడుతున్నవి. పైగా సుమారు 600 పశువైద్య కేంద్రాలలో ఇంతవరకు 845 కేంద్రాలున్నాయి. పశువైద్య కృతిమ గర్భోత్పత్తి కార్యాలయాల్లో 112 మన్ను ఇప్పటికే పరిపాలించబడ్డాయి.

పిలిచే తోడు, ఎర్రుపడి తమకుపోయిన పశువులను కాపాడడానికి "గోపదశాలలు" అంటూ ఏర్పాటు చేస్తున్నారు. ఇంతవరకు ఇలాంటి గోపదశాలలు దేశంలో మొత్తం ఇరవై నాలుగు ఏర్పాటయాయి.

ఇక మేలిమిజాతి ఆబోతులను పెంపొందించడానికి గోసంపర్కపు సంఘం కూడా ఆర్థికంగా చాలా సహాయం చేస్తున్నారు. ప్రతి గోశాలలోనూ, మూడవ పెంపకపు దూడలను పరిపాలించి, గోపాలుడైన శ్రీకృష్ణుడు తన చిత్రపటాన్ని తో గోపర్దన పర్వతం ఎత్తి అక్కడి గోసంపదను కాపాడాడు తమ గోపాలాన్ని తదనుగుణంగా సంరక్షించినందుకు గోపాలుడు శ్రీ కృష్ణుడికి "గోపర్దధారి" అని పేరు పెట్టారు. ఈ ఇతిహాసం మీద ఆధారపడి వుండేగా, "గోపాలాష్టమి"ని మనదేశపు ప్రజాశాస్త్రదృష్ట్యా కూడా భారతీయులు చాలా ముఖ్యమైన ఉత్సవంగా పరిగణించవలసివుంది. పశుసంపదను సర్వవిధాలా అభివృద్ధి చేయడం మనదేశపు ప్రజాశాస్త్రలో ముఖ్యాంశం. భారతీయుల దృష్టిలో ఆవూ, ఎద్దూ, కాపుదేనువుతోనూ సందితోనూ తుల్యమైనవి. ఆవూ ఎద్దూ తమకాలు భారతజాతి అంతటికీ ఆరాధ్యదైవాలు.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, భారత ప్రభుత్వం దేశంలో పశుసంపదను అభివృద్ధి చేయడానికి అనేక పథకాలు తయారు చేసింది. ముఖ్యాంగంలో కూడా, ఉత్తమజాతి పశువులను పెంచి పోషించడం, ప్రభుత్వం నిర్వర్తించవలసిన విధులలో ఒకటిగా నిర్దేశించబడింది. ఈ లక్ష్యాన్ని కొనసాగించడానికి 1951 లో గోసంపర్క సౌద్యకూన్ని ప్రారంభించడ మైంది. అప్పటినుంచీ గోసంపర్కపు కేంద్ర సంఘంవారు, గోపదశాలలు, గోశాలలు, పశుజాతి అభివృద్ధికై అనేక రకాల కార్యక్రమాలు అమలు జరుపుతున్నారు.

పంచ వర్షప్రణాళికను అనుసరించి, పశుజాతి అభివృద్ధికై దేశంలో 600 కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రతిమూడు లేక నాలుగు గ్రామాలకూ కలిపి ఇందు నిమిత్తం ఒక ప్రత్యేక పశువిభాగ ఏర్పాటు చేయబడుతూంది. ఇక్కడి జాతిరకం అభివృద్ధికు నిర్వీర్యం చెయ్యబడుతూ ఉత్తమజాతిపశువులను పెంచడానికి కృషి జరుగుతోంది. దీనికి తోడు 150 కోట్ల కృతిమగర్భోత్పత్తి కార్యాలయాలు కూడా ఏర్పాటు చేయబడుతున్నవి. పైగా సుమారు 600 కేంద్రాలలో ఇంతవరకు 845 కేంద్రాలున్నవి. పశువైద్య కృతిమ గర్భోత్పత్తి కార్యాలయాల్లో 112 మన్ను ఇప్పటికే పరిపాలించబడ్డాయి.

ఇక మేలిమిజాతి ఆబోతులను పెంపొందించడానికి గోసంపర్కపు సంఘం కూడా ఆర్థికంగా చాలా సహాయం చేస్తున్నారు. ప్రతి గోశాలలోనూ, మూడవ పెంపకపు దూడలను రూపాయల తోడ్పాటు, పశువైద్యం చేయబడుతోంది అని చెప్పి కృషి చేయబడుతోంది. ఇప్పుడు పశువైద్యం చేయడానికి కృతిమ గర్భోత్పత్తి కార్యాలయాల్లో 112 మన్ను ఇప్పటికే పరిపాలించబడ్డాయి.

ఇక మేలిమిజాతి ఆబోతులను పెంపొందించడానికి గోసంపర్కపు సంఘం కూడా ఆర్థికంగా చాలా సహాయం చేస్తున్నారు. ప్రతి గోశాలలోనూ, మూడవ పెంపకపు దూడలను రూపాయల తోడ్పాటు, పశువైద్యం చేయబడుతోంది అని చెప్పి కృషి జరుగ

హరిజనవాడలకు 86 రేడియో సెట్లు

రేడియో మాసమునకు సముచితమైన సమాప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 3 భారతప్రభుత్వ తపాలాతంతిశాఖ మంత్రి శ్రీ జగజీవనరామ్ ఈ వేళ దేశమునందలి హరిజనవాడలకు 86 రేడియో సెట్ల బహూకరించారు

గాంధిమహాత్ముని 86 వ జన్మదినోత్సవమైన అక్టోబరు 2న ప్రారంభిమైన రేడియో మాసము ఈ రేడియోలప్రదానోత్సవంతో సమాప్తమైంది గాంధిమహాత్ముని వయస్సును సూచించేటందుకుగాను 86 రేడియోలను హరిజనులకు బహూకరించారు

న్యూఢిల్లీలో, గాంధి మహాత్ముడు బసచేస్తూవుండిన హరిజనవాడలో ఈ ఉత్సవం జరిగింది.

ఈ సెటను మంత్రి బహూకరిస్తూ యిట్టి సౌకర్యాలకు నోచుకొనని హరిజనులకు విద్యావిజ్ఞాన దాయకములైన రేడియోలు చాలా ఉపయోగించుతవని అన్నారు హరిజనులబలేమి వెనుకబడివున్న యితర తిరగతులవారికిగూడా యిట్టిసౌకర్యాలు కల్పించాలని ఉద్బోధించారు

51 రేడియోలను రేడియో ఉత్పత్తిదార్లు వర్తకులు దానంచేశారు తిక్కిన వాటని షెడ్యూలుజర్లాల, జాతుల కమిషనరు దానం చేశాడు:

వెనుకబడిన తరగతుల కమిషను అధ్యక్షుడు కాకా కలేల్కర్ మాటాడుతూ రేడియోల బహూకరణ పర్వోదయ ఉద్యమంలో అంతర్భాగము వెనుకబడివున్న పోదరుల విషయమై మాపిన ఆశ్రద్ధకు మనం ప్రాయశ్చిత్తం చేసుకోవాలి జ్ఞాపకము నంపదను, పర్వకులు పాధనములను వాటికి నోచుకోని వారితో పాటు పంచుకోవాలని మనశాస్త్రి ఘోషిస్తున్నవి అని అన్నారు

వారానికి ఒకరోజు శెలవు

యజమానుల సంస్థలకుకూడా వర్తింపు

బందరు, అక్టోబరు 31 1947 మద్రాసు షాపుల పనివారల, యజమానుల చట్టంక్రింద యజమానులు, వారి పనిచేసే కుటుంబ సభ్యులుగల వర్తక షాపుల వారానికి ఒకసారి కట్టివేయు సక్కరలేదనే 22-12 58 ఉత్తర్వుపని వారంలకు చాలా బాధాకరంగా ఉన్నదనీ, ఈ మినహాయింపును రద్దుచెయ్యాలనీ పనివారల సంఘాలు ప్రభుత్వానికి వరకాసులు పంపుకున్నాయి రాష్ట్ర లేబర్ కమిషనర్, ఫ్యాక్టరీల ప్రధాన ఇనస్పెక్టర్ తీర్యాదులను విచారించి, పై మినహాయింపును రద్దు చేయాలని సిఫార్సుచేయగా, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిశాఖవారు 27-9-54 వ ఉత్తర్వు జారీచేస్తూ యజమానులు, వారి కుటుంబ సభ్యులుగల షాపులు వారానికి ఒకదినం శెలవుఇవ్వ నవసరం లేదనే ఇదివరకటి ఉత్తర్వును రద్దు చేశారు ఇకనుండి వారుకూడా వారు పడిపే షాపులను, వర్తక సంస్థలను వారానికి ఒకరోజు మూసివెయ్యవలసి ఉంది. (స్వ వి)

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహమద్దులు వెగ పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స
క్యాటలాగు ఉచితము: పంపబడు
జి. వి. రెడ్డి & కో (రిజిష్టర్డు)
"భాస్కరాశ్రమము"
గోపాలపురం తూ గోదావరి (A P)

గవర్నమెంట్
తిన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వరవార్ శిరోజమార్జి.

ALARM TIME PIECE
GTD 3 YRS FOREIGN MADE

For First time at so low price
PRICE Rs 12/ SUPERIOR 14/
PIONEER WATCH CO
POST BOX NO 11426 CALCUTTA

చైనా ఇండియాల మధ్య పండితుల, విద్యార్థుల మార్పిడి

పండిత నెహ్రూ సూచన

కలకత్తా, నవంబరు 8 ఆర్థిక శాస్త్రము, గణితము, లెక్కల పేకరణ శాస్త్రాలలో పండితులైనవారు ప్రవీణులైనవారు, వీటిని అభ్యసిస్తున్న విద్యార్థులు చైనానుండి భారతదేశం రావడమూ, భారతదేశము నుండి చైనా వెళ్లడమూ అవసరమని పండిత నెహ్రూ ఈ వేళ యిక్కడ ఉద్బోధించారు

ఇక్కడికి అరువెళ్ళి దూరంలో వున్న లెక్కల పేకరణ సంస్థ (సాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్)లో మాట్లాడుతూ చైనాలో అభివృద్ధి కార్యక్రమాలను అతి సమర్థంగా, అతి శీఘ్రంగా మంచి క్రమశిక్షణతో కొనసాగిస్తున్నారని పండిత నెహ్రూ అన్నారు భారత సంక్రీకృతమై ప్రభుత్వ అజమాయిషీక్రింద, సమర్థులైన ప్రవీణుల పథకాలు చేస్తున్నారనీ, దీనిగా ఈ పథకాలను అమలు చేస్తున్నారనీ నెహ్రూ తెలిపారు

నదుల నీటిని మళ్లించడం కూడా దురాక్రమణే కావాలి

పాకిస్తాన్ ప్రతినిధి వాదం

న్యూయార్కు, నవంబరు 8 దురాక్రమణ అంటే ఏమిటో నిర్వచించి, అందులో నదులనీటిని మళ్లించడం గూడా దురాక్రమణ క్రిందనే జమ అవుతుందని పేర్కొనవలసిందని సమితి న్యాయసంఘంలో పాక్ ప్రతినిధి శ్రీ ఎస్ ఎస్ జంజ్ ఒక వాదంచేశారు

ఈ నదులనీటిని తరలించడం, లేక ప్రవాహాన్ని తగ్గించడం నిమిత్తం యత్నించడం, ఇనిఅన్నీ అర్థిక దురాక్రమణక్రిందకు వస్తాయని ఆట్లాగే దురాక్రమణ అన్నది అనేకరకాలుగా వుంటుందని, ఏ దేశం యొక్క అర్థిక స్వాతంత్ర్యాన్ని గాని ఉపద్రవంపాలు చేసే ఏ పనిఅయినా పాయుధ దురాక్రమణలాగా అర్థిక దురాక్రమణ అవుతుందని అన్నారు

క్యూబా అధ్యక్షుడు

హవానా, నవంబరు 3 క్యూబా అధ్యక్షుడుగా జనరల్ బుల్గనిన్ బాతిస్తా ఎన్నుకోబడ్డారు ప్రతిపక్షాలు ఎవ్వరూ ఈఎన్నికలో పోటీచెయ్యలేదు ప్రతిపక్షం నాయకుడు డా॥ కార్లస్ మార్టిన్ ఈ లో ఎన్నికలపచ్చి అభ్యర్థంత్రంగా జరుగుతున్నాయని అన్నారు

లాకమిషన్ స్థాపనకు కృషి

న్యూఢిల్లీ, నవంబరు 3 దేశంలో భాషాల్లను, శాస్త్రాలను పరిచయదానికి 'లా కమిషన్'ను ఒకదాన్ని నియమించవలసిందిగా కోరుతూ 50 మంది లోక్‌సభ సభ్యులు పార్లమెంటు సమావేశంలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించ దలచుకున్నట్లు నోటీసు అందచేశారు

దేశంమంచి కోరుల ఎగుమతిని విశేషంగవలసిందిగా కోరుతూ శ్రీ ప్రఫుల్ల సింగ్ బాఫీ మరో తీర్మానానికి నోటీసు ఇచ్చారు.

విద్యావిధానం ఎట్లా వుండాలో రూపొందించేందుకు గాను రాష్ట్రాలకు సలహాలిచ్చేందుకు విద్యా వేత్తలతో ఒక సంఘాన్ని నియమించవలసిందిగా సూచిస్తూ శ్రీ ద్వివేది ఒక తీర్మానానికి నోటీసు ఇచ్చారు

జపానుకు భారతీయ పత్రికలవారి రాక

టోక్యో నవంబరు 2 భారతదేశం నుంచి ముగ్గురు ప్రముఖ పత్రికారచయితలు ఇవాళ ఇక్కడికి వచ్చారు జపాను విదేశాంగశాఖ ఆహ్వానంపై వచ్చిన పీరీజిలో మూడువారాల పాటు వుంటారు, వీరిపేరు (1) డి పి వాగ్-ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా జనరల్ మేనేజరు, (2) శ్రీ ఎం మొరేస్-ఫ్రీప్రెస్ ఆఫ్ ఇండియా సంపాదకుడు (3) శ్రీ పి రిశ్వాన్-అమృత బజార్ పత్రిక చీఫ్ న్యూస్ ఎడిటర్

రేడియోప్రదర్శనం సమాప్తి

మదరాసు, నవంబరు 8: రేడియో మాస ఉత్సవాల సందర్భమున ఎగ్మూరు మ్యూజియం పెంటెనరీ హాలులో ఏర్పాటు చేయబడిన ప్రదర్శనము నిన్నటితో పరిసమాప్తి పొందినది గత వారంలో యీ ప్రదర్శనాన్ని ఒకలక్షకు పైగా ప్రేక్షకులు దర్శించారని అంచనా వేయబడ్డది

అఖిలభారత రేడియో వర్తకుల సంఘం మద్రాసు శాఖవారు అఖిలభారత మద్రాసు ప్రభుత్వ రేడియో, బ్రాడ్కాస్టింగ్ శాఖలవారి సహాయ్యం సహకారములతోను యీ ప్రదర్శనమును ఏర్పాటుచేసి నిర్వహించారు 19 రేడియో డిస్ట్రిబ్యూటర్ల ప్రతినిధి సంస్థలు యిందు రేడియోలను తత్సంబంధములైన పరికరాలను ప్రదర్శించినారు ఏ ఐ ఆర్ వారు కూడా యీ ప్రదర్శనములలో స్టూడియో ప్రసారము ప్రదర్శనాలను ఏర్పాటుచేసి ప్రదర్శనాన్ని ఆకర్షవంతం చేశారు ఈ ప్రదర్శనము ప్రజలలో రేడియో ఆసక్తిని వృద్ధిచేయగలిగినది ప్రదర్శనము ఎరిఎరూ ప్రసంధ్యనవ అఖిలభారత రేడియో వర్తకుల సంఘంవారు పత్రికలవారిని ఆహ్వానించి అల్పాహారవిందు యీరారు.

మద్రాసులో ఆసియా శాంతిసభ

వ్యాసరచన పోటీలు నిర్వహించడానికి నిర్ణయం

మదరాసు, నవంబరు 8 మదరాసులో డిశంబరు కడపటి వారమున జరుగనున్న ఆసియా శాంతి ఐక్యతల అఖిలభారత కాంగ్రెసు సమావేశం సందర్భమున మళయాళం, తెలుగు, తమిళము, కన్నడము హిందీ ఇంగ్లీషు భాషలలో వ్యాసరచన పోటీలు జరుపుటకు ఆహ్వానసంఘంవారు నిశ్చయించియున్నారు ప్రతిభాషలోనికి రెండు బహుమతులు యివ్వబడతాయి ప్రతివారు పోటీలలో వాలాంతవచ్చు వ్యాసాలు 3000 పదాలకుమించకు డాడిశంబరు 10 వ తేదీలోగా జడ్జీలకు అందజేయాలి

వ్యాసరచనకు విషయాలు (1) ప్రపంచశాంతిరక్షణకు నెహ్రూ చౌ ఒప్పందం ప్రాతిపదికకావచ్చు (2) ఆసియా శాంతిభద్రతలకు పీటో ప్రమాదకరం (3) జర్మనీ పునరాయుధ ధారణను ప్రపంచశాంతికి విపత్కరము

తెలుగు వ్యాసరచన పోటీకి యీ క్రిందివారు జడ్జీలుగా వ్యవహరిస్తారు (1) శ్రీ కాపి ధర్మారావు గ్రంథకర్త రచయిత (2) మహాకవి శ్రీ శ్రీ (3) అరి రుద్రాకవి, గ్రంథకర్త

తెలుగు వ్యాసాలు శ్రీ కాపి ధర్మారావు, స్వామిపిళ్ళవిధి నెం 17, తిరువళ్ళిక్కేణి మదరాసు రకు పంపాలి

అనుమానంపై నల్గురి అరెస్టు

మద్రాసు, నవంబరు 8: పూలు అంగడి తిపాలా ఆఫీసుపద్ద పోలీసులు ఇవాళ అనుమానంపై నల్గురు ఉత్తర ప్రదేశ నివాసస్థులను పటుకొన్నారు పదిరోజుల క్రితం ఇదేచోట 50 రూ॥ ల ఇన్సూర్డ్ కవరు, పొగాకుపట పోస్టాఫీసులో 5 000 రూ॥ల ఇన్సూర్ కవరు పోయినవి గతవారం బ్రాడ్వేలో రూ 1,500 ల ఒక లీడీ ఫ్యాక్టరీ యజమాని జేబులో పెట్టుకొని ఉండగా పోయినవని డబ్బు క్రిందపడి ఆమెతో పాటు వారు అటుతిరగ్గా ఈ దొంగతనాలు పోస్టాఫీసులో పేరస్థులు చేశారని తెలుస్తోంది ఈ పట్టుబడిన వారిలో ఒకరిద్దరి ఖాళీ ఇన్సూర్డ్ కవరును పోలీసులు పట్టుకున్నారు

శ్రీ రామానుజరావు నాయుడు గౌరవార్థం విందు

మద్రాసు, నవంబరు 8: శ్రీ వెంకటేశ్వరవిశ్వకళాపరిషత్తు రిజిస్ట్రారుగా నియమించబడిన శ్రీ ఎం రామానుజరావునాయుడుగారికి నిన్న సాయంత్రం ఉడ్ల్యాండ్సులో అతిథేయ వర్గంవారు అల్పాహారంవిందు చేశారు. అతిథులకు శ్రీ వేపులపల్లి కృష్ణశాస్త్రిగారు స్వాగతమిచ్చారు విందు అనంతరం జరిగిన పిడ్కోలు సభకు ప్రజాసభ సభ్యులు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు అధ్యాపకులు, శ్రేయోభిలాషులు ఆర్ కృష్ణమూర్తి వారు వెంకటేశ్వరరావు, డా॥ గిడుగు సీతాపతిగారలు నాయుడుగారి ఇనుగడకాలను ఉగ్గడించారు శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రిగారు ఆశీర్వచన పద్యాలు చదివారు డి రామచంద్రారెడ్డిగారు అభినందనాలు తెలిపిన తిర్వాతి ఎం ఎల్ గాన సరస్వతిగారి గానంతో సభ ముగిసినది

శ్రీ కందా భీమశంకరం గారికి తేనీటి విందు

న్యాయమూర్తిగా నియమింపబడిన సందర్భములో

గుంటూరు, నవంబరు 2 ఆంధ్రా హైకోర్టులో న్యాయమూర్తిగా నియమితులయిన శ్రీ కందా భీమశంకరం గారి గౌరవార్థం పట్టాభిపురం సహకార గృహనిర్మాణ సంఘంవారు నిన్న సాయంత్రం కాంగ్రెసు విహార్‌లో తేనీటి విందు చేశారు ఆ సంఘం అధ్యక్షులు శ్రీ కె చంద్రమౌళి, కార్యదర్శి శ్రీ ఎం రాధాకృష్ణమూర్తిగారలు న్యాయమూర్తికి పుష్పమాల సమర్పించారు పట్టాభిపురకాలనీ స్థాపకులు శ్రీ సి సూర్యనారాయణగారు ఖద్దరు నూలు దండ సమర్పించారు

తేనీటివిందుకు హైకోర్టు న్యాయవాదులు, పట్టాభిపురనివాసులు పలువురు వచ్చారు. న్యాయమూర్తి పట్టాభిపురంలో ఉంటున్నారు (స్వ వి)

కంబంతాలూకా కాంగ్రెసు కార్యకర్తల సభ

కంభం అక్టోబరు 29 ఈ తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం యీనెల 25 వ తేదీ రాత్రి గిద్దలూరు గ్రామంలో, జిలా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెండెకంటి వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతన జరిగింది అధ్యక్షులు ప్రసంగిస్తూ, కాంగ్రెసు కార్యకర్తలు గ్రామీణ ప్రజలతో అత్యంత సన్నిహితత్వం యేర్పరచుకొని వారి సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని విజ్ఞప్తిచేశారు రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనను ప్రశంసించారు

శ్రీ పి రంగారెడ్డి ఎం ఎల్ ఎ గారు సభను ప్రారంభిస్తూ స్వరాజ్యాన్ని సురాజ్యంగా చేసుకొనడానికి అందరూ ప్రయత్నించాలన్నారు తాలూకా కాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీమట్టా వెంకటసుబ్బయ్య సుప్తాగారు ప్రసంగిస్తూ మద్య నిషేధ కార్యక్రమం జయప్రదం చేయాలని విజ్ఞప్తిచేశారు. (స్వ వి)

కమ్యూనిస్టులకు ఉప ముఖ్యమంత్రి జవాబు

(4 వ పేజీ తరువాయి)

పంజాయిస్ తెప్పకొట్టే పద్ధతి అక్కడికక్కడ, మదరాసులో అమలులో పెట్టడం చాలా అవసరం" అని ప్రతిపక్ష నాయకుడన్నారు రాజకీయ బాధితులకు ధూములు లిచ్చే విషయంలో ప్రభుత్వం తమ ఉత్తర్వులను జారుచేసి, తీరా శాసన సభ్యులు యీ సమావేశానికి హాజరయ్యే సమయం తమ తమ నియోజక వర్గాలను వదలి ఇక్కడికి వచ్చిన తిర్వాత, మొన్నటి ఆ ఉత్తర్వులు ప్రకటించింది ప్రభుత్వ ఉత్తర్వులు సత్యాగ్రహ కార్యాచరణ సాధించిన విజయమేనని శాసన సభ్యులు ప్రజలకు చెప్పి వీలు లేకుండా చేయడానికి ఆలస్యంగా ప్రభుత్వం ఆ ఉత్తర్వులను జారీచేసింది" అని శ్రీ వాగిరెడ్డిగారన్నారు.

రాజకీయ బాధితులకు ధూములు దానంగా యిచ్చే ఆచారం మొగలు రాజుల కాలంలో నూ బ్రిటిష్‌వారి హయాంలోగూడా అమలులో ఉన్నదని రెవెన్యూమంత్రి కోటిరెడ్డిగారు, చెప్పిన ఉదాహరణ విషయం ప్రసావిస్తూ, యీ బాధం, మొగలు చక్రవర్తులు, బ్రిటిషు పాలకులు సృష్టించిన జమీందారీలపై కాంగ్రెసువారు నడిపిన ఉద్యమం ఆశయానికి విరుద్ధం అని వాగిరెడ్డిగారు విమర్శించారు

ప్రభుత్వం శాసనసభా తీర్మానాలకంటే గూడా, ప్రదేశ కాంగ్రెసు తీర్మానాలను అమలు జరపడంలోనే ఎక్కువ ఆసక్తితో ఉన్నది మద్యనిషేధ సమస్యపై అసెంబ్లీ తీర్మానం అమలుజరుగకపోగా, ప్రదేశ కాంగ్రెసువారు రాజకీయ బాధితులకు ధూములు త్వరగా యివ్వాలని తీర్మానంచేయడం తడవుగానే, ధూములిచ్చడానికి ప్రభుత్వం ఒక స్పెషల్ ఆఫీసరును నియమించింది" అని ప్రతిపక్ష నాయకుడు అన్నారు

వాగిరెడ్డిగారు తమ ప్రసంగం చాలించి కూర్చోగానే, కాగధూపనంగారు లేచి, కమ్యూనిస్టుపార్టీ నిర్వాణాత్మకంగా సాధించిన సమతిమీటో ప్రసంగంలో తెలుపబోతేమని అన్నారు.

శ్రీ వాగిరెడ్డి కడచిన సంవత్సరం ప్రభుత్వం యేకాద్దిగానే మంచిపనులు చేసిందంటే, చెనుకఉండి మేము ముల్లు పోట్లు పొడవడం మూలంగానే మేము అధికారంలో ఉంటే, యింతవరకూ, యీ ప్రభుత్వం చేసిన పనులన్నీ మూడు నెలల్లో చేసేశాళ్ళము మీగతా నెలల్లో మిగతా పనులు చేశాళ్ళము కొన్ని పనులు చేసేందుకు మనియోగించబడ్డాయి" (పి టి ఐ)

విశ్వాసరాహిత్య తీర్మానం చర్చప్రారంభం

(1 వ పేజీ తరువాయి)

అభ్యంతరాన్ని త్రోసి వేస్తున్నాను"

శ్రీ లచ్చన్నగారి ప్రసంగం

శ్రీ లచ్చన్నగారు తమ తీర్మానంపై యీలా ప్రసంగించారు

"మద్య నిషేధ సమస్య విషయం విచారించుటకు రామమూర్తి కమిటీని ప్రభుత్వమే నియమించింది కమిటీ నివేదికను 1954 మే 27వ తేదీన శాసన సభ చర్చించింది అసలు ఆ నివేదిక శాసనసభ చర్చించినదోలా, అసధికార కార్యక్రమంకోసం ప్రత్యేకించబడింది అయినా, ముఖ్యమంత్రి ప్రకాశం గారు, అధికార కార్యక్రమంపై శాసనసభ చర్చ సాగించడానికి వీలుగా, శాసనసభ నిబంధనలలోని 24 వ నిబంధనను కాత్మకంగా రద్దుచేయాలని ప్రతిపాదనచేశారు తీరా శాసనసభ రామమూర్తి కమిటి నివేదికను చర్చించి తీర్మానం ఆమోదించినతిర్వాతి, అది అసధికార తీర్మానమేనని, తాము పరిశీలించగలమని ప్రభుత్వంవారు అన్నారు

లచ్చన్నగారు యింకా కొద్దినిమిషాలు ప్రసంగించినతిర్వాత సమావేశం 2 గంటలదాకా వాయిదాపడింది

మధ్యాహ్నం చర్చ

శాసనసభ మధ్యాహ్నం తిరిగి సమావేశంకాగానే కోరం లేదు మళ్లీ నిన్నటిలాగానే కోరంగంట మ్రోగింపబడింది

డిప్యూటీ స్పీకరు పసల సూర్యనారాయణరావుగారు అధ్యక్షస్థానంలో కూర్చొన్నారు

శ్రీ గాతులబద్దన్నగారు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ యీలా అన్నారు

ఒక రాజకీయసంస్థ పత్రికలమీద ఆలంగా, మంత్రివర్గం మద్యనిషేధ కమిటీని వేధిస్తై, తగిన నిర్ణయానికి రాలేకుండాఉన్నది ఈ కమిటీ శ్రీ సంజీవరెడ్డిగారి, అభిప్రాయంవారి ఆమోదం తెలుసుకొన్న మీదటే యేర్పాటుచేయబడింది మద్యనిషేధంవల్ల ఎలా అమలు జరుగుతున్నది విచారించి, ఉచితమైన శిఫార్సులుచేయుటకే యీ కమిటీని యియమించబడింది కాని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు శ్రీ కళా వెంకట్రావుగారు, ఈ కమిటీ పని మొదలుపెట్టిన తొలిదినాలలోనే, మద్యనిషేధపట్టాన్ని రద్దుచేసివేయడానికి ప్రయత్నించినట్లయితే లేదా ఉపాధ్యక్షుడు పనికి రాజీనామా ఇస్తానని బెదిరించారు వ్యామోహితారాం ఉపవాసదీక్ష వహించారు ఏపరిస్థితుల్లో మద్యనిషేధాన్ని సవరించకూడదు ఉపాధ్యక్షుడు అని ఉపముఖ్యమంత్రి ప్రతిజ్ఞ చేస్తూ చెప్పుకొచ్చారు మార్చి నెలలో మాజీ కల్లుగీతవారి తిరుపున, ఒక రాయబారం వారు ముఖ్యమంత్రిని ఉపముఖ్యమంత్రిని కలుసుకున్నారు. కొని మంత్రులు వారికి సంతృప్తికరమైన హామీ యివ్వలేదు ఇక్కడనాగాని, మరెక్కడైనాగానీ, ఇంతవరకూ ఎవరూ రామమూర్తికమిటీ, తమ నివేదికను తొందరపాటుగా బ్రాకారనిగానీలేదా యదార్థనివేదనలు పరిశీలించలేదని గానీ అనలేదు

మద్యనిషేధ చట్టాన్ని సరిగా అమలు జరపకపోయినందున, త్రాగుడు అలవాటు మరి ఎక్కువైందనీ, మద్యం పరిశోధనకు గాకపోవడంచే ఆరోగ్యం గూడా వృద్ధియౌతున్నదనీ రామమూర్తి కమిటివారు ఋజువుచేశారు భారీయెత్తున కుటీర పరిశ్రమగా తయారైనట్టు సారా, సంఘాన్ని పీల్చి పిప్పిచేస్తున్నది రామమూర్తి కమిటి శిఫార్సులు, మద్యనిషేధానికి విరుద్ధంగా లేవని సంజీవరెడ్డిగారి పత్రికా కొటేషనులతో మాట్లాడుతూ చెప్పారు అయినా, రామమూర్తి కమిటీ నివేదికను అమలు జరపడానికి వారు సిద్ధంగాలేరు మద్యనిషేధాన్ని ఉల్లంఘిస్తున్నది ధనికులే వని అంటున్నారుగాని ప్రభుత్వం యింతవరకూ, దొంగసారాబట్టీలు పడుపుతున్న ధనికులలో ఒక్కర్నీగూడా అరెస్టుచేయలేదు మద్యనిషేధం అట్టం క్రింద అరెస్టు అయినవాళ్లంతా గర్భదరిద్రులు ఈ మద్యనిషేధంవల్ల బాగుపడుతున్నది మూడు తెగలవాళ్లు ఒకటి మద్యనిషేధ సిబ్బంది రెండు, దొంగసారాబట్టీలకు డబ్బు పెట్టుబడి పెట్టే పెద్దమనుష్యులు మూడు వాళ్లనుకాపాడే శాసనసభ్యులు, మద్యనిషేధంవల్ల అవినీతి పెరుగుతుంది ఇంతవరకు యదార్థము కల్లుగీతివల్ల జీవనం చేస్తుంటే వాళ్ళు చేపలుపట్టారు వాళ్ళంతా యిప్పుడు నిరుద్యోగులైపోయారు వాళ్ళంతా సత్యాగ్రహం చేస్తున్నారు అందులో అత్యధికులు మద్యనిషేధంవల్ల మైంది ప్రజలకు జీవనం పోయింది ఆలాంటప్పుడు మద్యనిషేధాన్ని ఎందుకు కొనసాగించాలి కైళ్ళను నింపుకోవడం కాదా నింపకోవాలి, ప్రభుత్వం మద్యనిషేధం కొనసాగించలేదు" అని లచ్చన్నగారన్నారు

ఈ తీర్మానంపై వోటింగు రేపు తేదీ సాయంకాలం 5 గంటలకు తీసుకోబడుతుందని స్పీకరు ప్రకటించారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారు యిలా మాట్లాడారు: "మద్యనిషేధ సమస్యపై రామమూర్తి కమిటీ నివేదికను అమలు జరుపవలసిందిగా కోరుతూ శాసనసభ తీర్మానించి పదునాలుగేండ్లైంది. శాసనసభ తీర్మానాన్ని అమలు జరుపవలసిందిగా అడిగినందుకు, కొందరిని ప్రభుత్వం జయిలులో పెట్టింది కాంగ్రెసు అజ్ఞప్రకారం పరిపాలించాలని మంత్రివర్గం అనుకొంటే, యీ శాసన సభను రద్దు చేయవచ్చు

శ్రీ డి. సీతారామయ్య:- శాసనసభ తీర్మానాన్ని మంత్రివర్గం అమలు జరపాలి

శ్రీ పాలా వెంకటసుబ్బయ్య:- ప్రజలను తాగి తందనా ఆడనివ్వాలని ప్రభుత్వాన్ని ఈ తీర్మానం కోరుతున్నది. ఇలాంటి తీర్మానంకన్నా ఏదో ఒక మంచి ఇరిగేషన్ ప్రాజెక్టు కానాలనే తీర్మానం చర్చ జేవాలనుకోవడం ప్రశంసనీయంగా ఉంటుంది మద్యనిషేధం అమలుజరపడంవల్ల, చాలామంది పేదవాళ్ళ తమ ఆర్థికస్థితిని బాగుపరచుకోగలిగారన్న యదార్థాన్ని మనం విస్మరించరాదు యేవో కొన్ని అక్రమాలుజరుగుతున్నకారణంతో ఒక మంచి పట్టాన్ని రద్దు చేయాలని మనంఆలోచించకూడదు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఈ దిశపజ్యాన్ని పథిలో చదివారు

"బంజరుభూముల పంపకమును పది రూప్యములకు పన్ను త్రోసివేత పదు నేడు ప్రాజెక్టులు ప్రారంభ కార్యము సామాజిక వికాసస్కీము లారు ఒకవర్షమందుమహోత్సాహమునుడింప చేసి ప్రభుత్వము చిత్తశుద్ధి భారతోపాధ్యాక్ష పండిత నెహ్రూల ఆశీస్సులను బొంది ఆడుగడుగున ప్రజల మన్ననలనుపొంది అభ్యుదయము గూర్చునట్టి ఈ కార్యక, లాపములకు కొలది జయమును కొని తెండు చిక్కనిడక సాగనీయుడి శాసన [సభ్యులారా"

త్రిమద్రమారమణ గోవిందాహరి

విరామ తీర్మానాలు

కర్నూలు, నవంబరు 6 ఈ వేళ శాసన సభలో మూడు విరామ తీర్మానాలను ప్రతిపాదించడానికి స్పీకరు నలపాటి వెంకట్రామయ్యగారు అనుమతి నిరాకరించారు

కోవూరు తాలూకా బాబ్బాల పరిష్కారాధి కారాలను నెలూరు సబ్ కోర్టునుంచి కొనలి సబ్ కోర్టుకు మార్చడంవల్ల నెల్లూరు జిలా కోవూరు తాలూకా ప్రజలకు కలిగిన అసౌకర్యాలను ప్రస్తావిస్తూ ఎస్ వేమయ్యగారొక (షెడ్యూల్) విరామ తీర్మానం ప్రతిపాదించారు కోరగా స్పీకరు అనుమతి ఇవ్వలేదు

బంజరు భూముల పత్యాగ్రహులను జైలు అధికారులూ పోలీసు అధికారులూ సరిగా చూడడంలేదనే విషయాన్ని ఎస్తావిస్తూ శ్రీ శ్రీ కృష్ణ (కమ్యూనిస్టు) గారల మరొక విరామ తీర్మానం ప్రతిపాదించకోరగా దానికి కూడా స్పీకరు అనుమతి నిరాకరించారు

గుంటూరుజిలా పల్నాడు తాలూకా అడవి భూములనుంచి కవులుదార్లను వెళ్ళగొడుతున్నారనే విషయం ప్రస్తావిస్తూ కె సుబ్బారెడ్డి (కమ్యూనిస్టు) గారు మరొక విరామ తీర్మానం ప్రతిపాదించకోరగా అందుకు కూడా స్పీకరు అనుమతి ఇవ్వలేదు

ఢిల్లీలో యువజనోత్సవానికి వచ్చిన ప్రతినిధులకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ గారు విందుచేసినప్పటిదృశ్యం



దుగ్గిరాల వినియోజకవర్గం నుంచి ఆంధ్ర అసెంబ్లీకి ఎన్నికైన పేదూరి బాగేశ్వరరావుగారిచేస్పీకర్ నవంబర్ 1 వ తేదీన పదవీప్రమాణాన్ని చేయించారు

కర్నూలులోని రాధాకృష్ణటాకీసులో అక్టోబరు 31 వ ద్వారం వెంకటస్వామినాయుడుగారి పాటకచేరీ జరిగింది

సమితిలో కొత్త దేశాల సభ్యత్వ సమస్యా పరిష్కారానికి భారత ప్రతినిధి పథకం

యూనైటెడ్ నేషన్స్, నవంబరు 8 సమితిలో కొత్తరాజ్యాలకు సభ్యత్వాన్ని చేకూర్చటం విషయమై ఏర్పడ్డ ప్రతిష్టంభనను తొలగించడానికి భారత ప్రతినిధివర్గం నేడుఒకమార్గాన్ని సూచించింది

దీన్ని అనుసరించి, భద్రతాసంఘం వారు సమితిలో సభ్యత్వంలేని అన్ని రాజ్యాల ప్రభుత్వాల ప్రతినిధులను ఆహ్వానించి వారిని మూడు వర్గాలు, వారి అందరితో సు ఈసమస్యను ఎట్లు పరిష్కరించాలో ఆలోచన జరపవలసి వుంటుంది

ఈఅర్థంతో ఇండియా ఒకతీర్మానాన్ని గూడా సమితి ప్రత్యేక రాజకీయసంఘంలో ప్రవేశపెడుతోంది ఈతీర్మాన పాఠాన్ని అన్ని సభ్యరాజ్యాల ప్రతినిధులకూ అప్పటికే ఇండియా అందజేసింది.

సమితిలో చేరాలని దరఖాస్తులు పెట్టుకొని, అసభ్యత్వం లభించకుండా వున్న దేశాలు 21 దాకా వున్నాయి.

సింహళభారత సంబంధాలు

శ్రీ దేశాయ్ సంతృప్తి

కొలంబో, నవంబరు 8: ఇండియా సింహళాలమధ్య సంబంధాలు ఇప్పుడు వున్నంత బాగా మరెప్పుడు లేవని సింహళం రేడియో విలేఖరితో మాటాడుతూ సింహళంలోని ఇండియా హైకమిషనర్ శ్రీ పి పి దేశాయ్ అన్నారు

మొన్న చేసుకున్న ఇండియా సింహళం ఒప్పందంలో సింహళ భారతీయుల సమస్యను పరిష్కరించుకోడానికి సత్యమైన ప్రయత్నం జరిగిందని దీన్ని ఆదరణలో పెట్టేప్పుడు చిల్లర సమస్యలు ఎన్నికలు ఎత్తివాటిని సూహార్దంతో పరిష్కరించుకోవచ్చునని క్రమంగా ఈసమస్యలన్నీ ఈ రెండు దేశాలకు సంతృప్తికరమైనవిధంగా పరిష్కారం అవుతాయని తాను భావిస్తున్నానని ఈనిలేఖరి అడిగిన ప్రశ్నలకు సమాధానంఇస్తూ ఆయనచెప్పారు

మంచి వాసనగలిగి పిన్నలకు, పెద్దలకు తీసుకోడానికి యిష్టంగా వుంటుంది



ఆ విషవ్రణమును, పుండును, లేక వావును జామ్-బక్‌తో మాన్పండి

Zam-Buk

జామ్-బక్ ప్రపంచంలో సర్వోత్కృష్టమైన వైద్యనివారిణి

నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం

అసెంబ్లీలో ప్రశ్నలు

కర్నూలు, నవంబరు 8 పెద్దూరు జిల్లాలో 849 పాఠశాలల్లో నిర్బంధ ప్రాథమిక విద్యా విధానం అమలులో వున్నదనీ, ఈ స్కీము అమలులో వున్నప్పటికీ బడికి వెళ్లని పిల్లలను శిక్షించే నిమిత్తం ఇర్య ఏమీ తీసుకొనలేదనీ ఈ వేళ శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎస్ వేమయ్యగారి ప్రశ్నకు విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్ వి వి పట్టాభి రామారావుగారు జవాబు చెప్పారు.

శ్రీ వేమయ్య: బడికి వెళ్లనివారిపై శర్య యేమీ తీసుకోనప్పుడు అసలు నిర్బంధ ప్రాథమిక విద్యా విధానాన్ని అమలు జరిపి ప్రయోజనం ఏమిటి?

మంత్రి: పాపుకూడా ఇది సంతృప్తి గాలేదు శర్యతీసుకోవాలంటే అనుసరించవలసిన పద్ధతి ఒకటి ఉన్నది నోటీసు ఫారములను అచ్చు వేయించ మని ఉత్తరువు లిచ్చాం అని తియారయా యనుకొంటాను. ఇక శర్య తీసుకొంటారు

శ్రీ రాజగోపాలరావ్: కైళ్ళలోకి పంపించే పద్ధతికంటే బడి పిల్లలకు మధ్యాహ్నం భోజనమూ, పాలు పంపిణీ చేసే పద్ధతిలో నిర్బంధ ప్రాథమిక విద్యావిధానం అమలుజరపడం మంచిది కాదా?

మంత్రి డబ్బుంటే అలా చేసే వాళ్ళల్లో మేము మొట్టమొదటివాళ్ళం కాని, ఆ పద్ధతి సమలుజరపడానికి మన ఆర్థిక పరిస్థితి యెంతవరకూ వీలుగా వున్నదా అనే విషయం ఆలోచించాలి

కేంద్ర ప్రభుత్వం నుంచి ట్రాక్టర్ల సప్లయి

వ్యవసాయశాఖ మంత్రి వివరణ

కర్నూలు, నవంబరు 8 1954 లో ఈ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం బుల్ డోజర్లనూ, ట్రాక్టర్లనూ కేటాయించ లేదు అని యీ వేళ శాసనసభలో ఎన్ వేమయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వ్యవసాయశాఖ మంత్రి పి తిమ్మారెడ్డిగారు చెప్పారు

ట్రాక్టర్లనుగాని, బుల్ డోజర్లనుగాని తీసుకోవడం నష్టదాయకమని భావించడంవల్ల ఈ ప్రభుత్వం వాటిని తీసుకొనలేదని ఒక అనుబంధ ప్రశ్నకు జవాబుగా వ్యవసాయ శాఖ మంత్రి చెప్పారు.

శ్రీ కె రామయ్యచౌదరి గంటల పద్ధతిలో కాక భూమి స్వభావాన్ని బట్టి తూ యంత్రాల కాడుగను ప్రభుత్వం నిర్ణయిస్తుందా?

మంత్రి: ఏ భూమి అయినా గంటకు అరవై నిముషాలే ఇప్పుడు నిర్ణయించిన లేట్లు కొంత నష్టంతో నిర్ణయించబడినవి ఇంకా తగ్గిస్తే నష్టం వస్తుంది

శ్రీ గోవిందరావు మనం వాటిని యెందుకు తెప్పించుకోకూడదూ?

మంత్రి తెప్పించుకోవడంలోగాని తీసుకోవడంలోగాని లోపమేమీలేదు బుల్ డోజర్లు, ట్రాక్టర్లూ కొనుక్కునే వారికి డబ్బు ఇస్తున్నాము

శ్రీ కాగిరెడ్డి ఎంత డబ్బు ఉన్నదికి ఎంతమందికి పంపిణీ చేశారు?

మంత్రి: 1953 54 లో 89 మంది రైతులకు సుమారు 7 లక్షల రూపాయలు పంపిణీ చేశారు 1954-55 లో 80 మంది రైతులకు పది లక్షల రూపాయలు ఇచ్చాము ఇంకా 15 లక్షల రూపాయలు కావాలని కేంద్ర ప్రభుత్వానికి వ్రాశాము

జిల్లావారీగా బడ్జెట్ లెక్కలు

తయారుచేసే ఆలోచన లేదని మంత్రి సమాధానం

కర్నూలు, నవంబరు 8 వచ్చే శాసనసభ సమావేశంలో, జిల్లాలవారీగా బడ్జెట్ లెక్కలను తయారుచేసే ఆలోచన లేదని ఆర్థికమంత్రి శ్రీ విశ్వనాథంగారు యివాళ శాసనసభలో శ్రీ ఎస్ వేమయ్యగారి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు

జిల్లావారీగా లెక్కలు తయారు చేయాలంటే చాలా చిక్కులున్నవని కేంద్రప్రభుత్వ గ్రాంట్లను, ప్రాంతీయ కార్యాలయాల ఖర్చును జిల్లాలవారీగా విభాగించడం కష్టమని ఆర్థిక మంత్రి తెలియజేశారు

పుంగనూరు జాతిపశువుల అభివృద్ధికి పథకం

కర్నూలు, నవంబరు 8: పుంగనూరు జాతిపశువుల అభివృద్ధికి ప్రభుత్వం ఒక పథకం అమలు జరపగలదని వ్యవసాయశాఖామంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు నేడు అసెంబ్లీలో శ్రీ వేమయ్యగారి ప్రశ్నకు సమాధానం ఇస్తూ చెప్పారు ఇందుకు 18,400 రూపాయలు అదనపు వృత్తి వ్యయం 18,000 రూపాయలు ఆవర్తి వ్యయం అవుతుందని కూడా ఆయన చెప్పారు.

లక్ష్మీనారాయణరెడ్డి హరిశర జాతిపశువుల అభివృద్ధికికూడా ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ తిమ్మారెడ్డిగారు పశువుల మూడ పనకు కృతజ్ఞతలు తెలుపుతూ అందుకు కూడా ప్రయత్నిస్తుంటమని చెప్పారు.

బస్సురూట్లను వేలం వేసే ఉద్దేశం లేదు

అసెంబ్లీలో శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

కర్నూలు, నవంబరు 8: రాష్ట్రంలోని బస్సురూట్లను వేలంవేసే ఆలోచన లేదనీ ఈ వేళ శాసనసభలో ఎస్ వేమయ్యగారు అడిగిన ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డిగారు జవాబు చెప్పారు

శ్రీ వేమయ్య: బస్సు రూట్లను వేలం పాటల్లయితే ప్రభుత్వానికి ఇంకా ఎక్కువ డబ్బువస్తుంది కనుక బస్సు రూట్లను వేలంవేసే పద్ధతి మంచిదేమో ప్రభుత్వం పరిశీలిస్తుందా?

ఉపముఖ్యమంత్రి ప్రభుత్వానికి ఆదేశాలు వల్ల కొద్దిగా డబ్బువస్తే రావచ్చు అవిధిక్త మద్రాసురాష్ట్రప్రభుత్వం యీ విషయాన్ని పరిశీలించింది ఈ పద్ధతిలోగల చిక్కుల కారణంగా విరమించుకోవడం జరిగింది

శ్రీ జి కొండయ్య: పెలూరు నుంచి కర్నూలుకు బస్సులు నడపడానికి ప్రభుత్వం అనుమతి ఇస్తుందా?

ఉపముఖ్యమంత్రి పెద్దపెద్ద రూట్లలో బస్సులు నడుపుతామని ఎవరన్నా ముందుకువస్తే ప్రభుత్వం ఆ విషయాన్ని పంతోషంగా పరిశీలిస్తుంది

శ్రీ ప్రకడకోటయ్య ఒక్కొక్క బస్సు యజమాని అధ్వర్యంలో ఉండవలసిన బస్సుల సంఖ్యను ప్రభుత్వం నిర్ణయిస్తుందా? ప్రస్తుతం ఒకే ఒక వ్యక్తికి అనేక రూట్లలో అనేక బస్సులుంటున్నవి

ఉపముఖ్యమంత్రి చాలా కాలం నుంచీ ఈ వ్యాపారం చేస్తున్నవారికి చాలా బస్సులుంటే ఉండవచ్చు అవి పరమయితే ఇకముందు గరిష్ఠ సంఖ్యను నిర్ణయిస్తాము

బస్సులను జాతీయంచేసే సూచన పరిశీలించబడిందనీ డబ్బులేనందున ఆ ఆలోచనను విరమించుకోవడం జరిగిందనీ పుండూరీకాఖాచారిగారి అనుబంధ ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి జవాబు చెప్పారు

ప్రతి పాఠశాలకూ ఒక తోట

ఏర్పాటుచేసే ప్రభుత్వ పథకం

కర్నూలు, నవంబరు 8 తోటలు పెంచే పద్ధతులు విద్యార్థులకు బాగా తెలిసి వారిలో ఆ అలవాటును అభివృద్ధి చేసే నిమిత్తం రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలన్నింటికీ ఒక భావితోటను ఏర్పాటుచేసే ప్రణాళిక ఒకటి ఆంధ్రప్రభుత్వ విద్యాశాఖాధికారుల పరిశీలనలో వున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది

ఇప్పుడు భావులు మాత్రమేవున్న పాఠశాలల్లో తోటలు పెంచే నిమిత్తం స్థలాలను ఇస్తారు. భావిగాని లేదా తోటస్థలంగాని లేని పాఠశాలలకు ఈ రెండింటినీ యేర్పాటు చేస్తారు

రాష్ట్రంలోని ప్రతి ప్రాథమిక పాఠశాలకూ ఈ రెండు సౌకర్యాలనూ యేర్పాటు చెయ్యడానికి గాను ఒక్కొక్క పాఠశాలకు 500 రూపాయలవరకూ ఖర్చు పెట్టవలసి వుంటుందని కూడా తెలిసింది

ప్రతిపక్ష ప్రభుత్వం

గవర్నరుకు లోకపార్టి అభ్యర్థన

కర్నూలు, నవంబరు 8 ప్రస్తుత మంత్రివర్గం పై తేనున్న విశ్వాస రాహిత్య తీర్మానం నెగ్గితే శాసనసభను రద్దుచేయటం జరుగుతుంది కాని వివాదర్భంలోనూ ప్రతిపక్షాలకూ ప్రభుత్వం ఏర్పాటుచేసే అవకాశం యివ్వమని ఆంధ్ర మంత్రులు ప్రచారం చేస్తున్నారని గర్జిస్తూ, ఈ సంగతి తెలుసుకొని కూడా గవర్నరు మందలించనందుకు నిరసిస్తూ ఆంధ్ర కృషికార్మిక పార్టీ కార్యవర్గం శాసనసభా పక్షం సంయుక్త సమావేశంలో గతరాత్రి తీర్మానించారు ప్రజాస్వామ్యం ఉన్నతి స్థాయిని పరిరక్షించేటందుకు గవర్నరు ప్రయత్నించటం అవసరం అని కూడా ఆ తీర్మానంలో పేర్కొనబడింది ఆ తీర్మానం నెగ్గితే ప్రతిపక్షానికి మంత్రివర్గం యేర్పరిచే అవకాశం యివ్వడం ప్రజాస్వామ్యపు సంప్రదాయమని కూడా పేర్కొనబడింది డా॥ ఎం ఎస్ద్యుడు అధ్యక్షతవహించారు

పర్లాకిమిడిలో ప్రశాంత పరిస్థితి

అధికారుల వివరణ

కర్నూలు, నవంబరు 8 ఒరిస్సా పరిహద్దు సమీపాన నున్న పాఠశాలలో మతాంతరాల డిప్యూటీ పోలీసు ఇన్స్పెక్టర్ కెరల్, శ్రీకాకుళం జిల్లా కలెక్టరుల పద్ధతిలో రాష్ట్రప్రభుత్వానికి చేరిన సమాచారాన్ని బట్టి పర్లాకిమిడిలో ప్రశాంత పరిస్థితి నెలకొల్పబడిందని అధికారికంగా చెప్పబడింది

పరిహద్దులలో తాము ఇక ఉండవనీ అగత్యం ఏమీలేదనీ, తమ తమ కార్యస్థానాలకు వెళ్లుటకు గాను పారిపట్నంనుంచి బయలుదేరుతున్నామని కూడా అక్కడ ఉన్న అధికారులు తెలియజేశారనికూడా చెప్పబడింది.

ఉన్నతపాఠశాలలలో నేషనల్ కేడెట్ కోర్సు

శాసనసభలో చర్చ

కర్నూలు, నవంబరు 8 నేషనల్ కేడెట్ కోర్సు కొన్ని ఉన్నతపాఠశాలలో ఇప్పటికే ఏర్పడి పనిచేస్తున్నదనీ, ఇతర ఉన్నతపాఠశాలలకుకూడా విస్తరించే ప్రయత్నం జరుగుతున్నదనీ శ్రీ లక్ష్మీనారాయణరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు బదులుచెపుతూ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు నేడు శాసనసభలో తెలిపారు

కేంద్రప్రభుత్వంవారు ఆంధ్రప్రభుత్వంతో సంప్రతించినమీదట నేషనల్ కేడెట్ కోర్సుకు రాష్ట్ర సలహాసంఘాన్ని ఏర్పాటుచేసిందనీ, ఆంధ్రప్రభుత్వం కూడాంచినవారందరూ ఈ సంఘంలో సభ్యులుగా నియమింపబడారనీ విద్యామంత్రి శ్రీ లక్ష్మీనారాయణరెడ్డికి చెప్పారు. శ్రీ కాగిరెడ్డిగారు ఆ సభ్యుల పేర్లను అడుగగా శ్రీ పట్టాభిరామారావుగారు వివరించారు

వెంకటేశ్వరు ఈ సంఘంలో ప్రస్తుతి డిప్యూటీస్పీకరను సభ్యుడుగా చేయకుండా మాజీ డిప్యూటి స్పీకరకు సభ్యత్వం ఇవ్వటానికి కారణమేమిటి?

(శ్రీమతి అమ్మన్నరాజా ఈ సంఘంలో సభ్యురాలిగా నియమింపబడింది)

మంత్రి ఈ సూచన అప్పుడు ఎవరూ చేయలేదు

కాగిరెడ్డి ఈ సంఘంలో ఒక్క అమెమాత్రమే సభ్యురాలిగాఉన్నది ప్రభుత్వం ఈ నియామకం జరిగేముందు మహిళా సంస్థలతో సంప్రతించిందేమో తెలుసుకోవచ్చునా? అలా నియమించటానికి ఆమెకు అర్హతి ఏమిటోకూడా తెలుపగలరా

మంత్రి ఆమె గత అనుభవాన్ని పురస్కరించుకొని ఈ నియామకం చేయబడింది

భూమిపట్టాల బదిలీ

శాసనసభలో రెవెన్యూ మంత్రి హామీ

కర్నూలు, నవంబరు 8 ఇవాళ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో, రెవెన్యూమంత్రి శ్రీ కోటి రెడ్డిగారు, శ్రీ వి రామారావుగారి ప్రశ్నకు సమాధానమిస్తూ, రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత పదరు భూమి తెలుగుకు పట్టా బదలీఅయినట్లు ఫలానా గడువులోగా గ్రామలెక్కలలో నమోదుకావలెనని ఒకనిరీతి మెమొరాండం ఉన్నదని తెలియజేశారు

శ్రీ టి ఎన్ వెంకటసుబ్బారెడ్డి రిజిస్ట్రేషన్ సమయంలో పట్టా ట్రాన్స్ఫర్ ఫారములనుగూడా పూర్తి చేయబడేటట్లు నిజమే కాని ఆ తర్వాతి పట్టా ట్రాన్స్ఫరు గ్రామలెక్కలలో నమోదు కావడం లేదు ప్రభుత్వం 10 రూ॥ ల అంతిమలో పుశిస్తు చెల్లించి రైతులకు శిస్తు మినహాయింపు చేసిందిగాబట్టి, పట్టా బదిలీలు త్వరగా జరిగేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకొంటుందా?

శ్రీ కోటిరెడ్డి భూమిశిస్తు మినహాయింపు మూలంగా, ఆ పనిచేయడం అవసరమే పనుకొంటా బోర్డెన్ని కోర్టుచిక్కులకు వారితీసే జాయింటు పట్టాలకేకం ఉన్నవి కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం తగిన ఆదేశాలిస్తుంది

చేనేతవస్త్ర విక్రయాభివృద్ధి

కర్నూలు, నవంబరు 8: చేనేత వస్త్ర విక్రయానికి ప్రతిజిల్లాకు ఒక 'వాన్' ఉండాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించగలదని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు శ్రీ వి వెంకటేశ్వర్లుగారి అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు

శ్రీ యస్ శివరామరెడ్డి ప్రశ్నకు సమాధానంచెపుతూ విద్యామంత్రి చేనేత పరిశ్రమాభివృద్ధికి కేటాయించబడిన పెన్ నిధి ఎలా ఖర్చు పెట్టబడిందో వివరించిచెప్పారు

శివరామరెడ్డి చేనేతవారిని సభ్యులుగా చేర్చటానికి కేటాయించబడిన ముతిము చాలా తక్కువగాఉన్నది ప్రభుత్వంవారు గమనిస్తారా?

మంత్రి అందుకు చాలినంత డబ్బు ఉన్నది ఆ మొత్తమే పూర్తిగా ఖర్చు కాలేదు

కోటయ్య పెన్ నిధి వినియోగానికి సంబంధించి 'ప్రోగ్రెస్' తెలియజేయ ప్రభుత్వం సంకల్పించి సభకు చెప్పారా?

మంత్రి ప్రయత్నిస్తాము

తాండవనది రిజర్వాయర్ స్కీము దర్యాప్తు

కర్నూలు, నవంబరు 1 విశాఖపట్టణం జిల్లాలోని గంటూరారి కొత్తి గూడెంవద్ద తాండవనదికి రిజర్వాయర్ నిర్మాణం స్కీముయొక్క విషయంలో పూర్తి దర్యాప్తుకు రాష్ట్రప్రభుత్వం మంజూరుచేసింది ఈ నిర్ణయప్రకారం కార్యమైనంతి త్వరలో పనికి ఉపక్రమించవలానికి వీలుగా, ఈ స్కీముకు సంబంధించిన పూర్తి దర్యాప్తులకు పూనుకోమని రాష్ట్రప్రభుత్వం ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్‌కు ఆదేశించింది.

ఉద్యోగ సంస్థ ద్వారా పనులు సంపాదించినవారు

ఆంధ్ర అసెంబ్లీలో ప్రశ్నలకు ప్లానింగ్ మంత్రి జవాబు

కర్నూలు, నవంబరు 8 గత పంచవత్సరం ఏప్రిల్ మొదటి తేదీనకు రాష్ట్రంలోని వివిధ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో పేర్లు నమోదు చేయించుకున్నవారిలో 17 812 మందికి ఉద్యోగాలు లభించలేదని ప్రణాళికా శాఖామంత్రి శ్రీ పంతులయ్యగారు నేడు శాసన సభలో శ్రీ కె కృష్ణారావుగారికి చెప్పారు

ఈపంచవత్సరంలో మార్చితో ముగిసిన పంచవత్సరంలో 68 845 మంది పేర్లు నమోదు చేయించు కున్నారని, 4, 597 మందికి ఉద్యోగాలు ఇవ్వబడినాయని కూడా ఆయన తెలియబరిచారు. ఇందులో ఏయే డిగ్రీలు, డిప్లొమాలవారు ఎంతెంత మంది ఉన్నారో చెప్పటానికి వీలుపడదని మంత్రిగారు అన్నారు

కృష్ణారావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన నిరుద్యోగుల ఆర్థిక బాధలకొరకు ప్రభుత్వం వీలయినంత కృషి చేస్తున్నదనీ, శాంతి ప్రభుత్వం ఎస్ఛేంజ్ వ్యవహార నిర్వహణను పరిశీలించి నివేదిక సమర్పించవలానికి ఒక విచారణ సంఘాన్ని నియమించిందనీ ఆసంఘం నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ విద్యామంత్రి చెప్పారు

వెంకట సుబ్బారెడ్డి దరఖాస్తుదారులు స్వయంగా రావలసిన అవసరం లేకుండా చేస్తారా?

మంత్రి ఒక్క శ్రీకాకుళంలో తప్ప ప్రతిజిల్లా కేంద్రంలోను ఎస్ఛేంజ్ ఉన్నది వీరి దరఖాస్తుదారులకు అప్పటికే ఇబ్బందిగా ఉంటే ఈవిషయం కేంద్ర ప్రభుత్వానికి రాస్తాం

వెంకట సుబ్బయ్యగారి ప్రశ్నకు బదులు చెపుతూ ఈ ఎస్ఛేంజీలను రాష్ట్రప్రభుత్వం అజమాయిషీ క్రిందికి తీసుకోవటం గురించి కేంద్రంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని చెప్పారు విద్యావంతులయిన నిరుద్యోగులను గురించిన వివరాలు వేరే రిందిగలవని విద్యామంత్రి శ్రీ కృష్ణారావుకు చెప్పారు

పాతిరాజు: నిరుద్యోగులకు జీవన భృతి ఇచ్చేవిషయం ప్రభుత్వం ఎరిగి లేస్తుందా?

మంత్రి అది చాలా పెద్దసమస్య శాసనసభ అంగీకరిస్తే మాకు అభ్యంతరం లేదు

శ్రీ కాకుళంలో ఎస్ఛేంజ్ స్థాపించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ హాచ్ యస్ దొరకు ఆయన చెప్పారు శ్రీ పి వి జి రాజు ప్రశ్నకు బదులుచెపుతూ ఉద్యోగాలలో చాలా భాగం ఎస్ఛేంజీల ద్వారానే ఇవ్వబడుతున్నాయని చెప్పారు నిరుద్యోగుల జీవనభృతి గురించి తీర్మానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలంటే ముందు ఆర్థిక పరిస్థితి మారుతోందా అని శ్రీ పట్టాభి రామారావుగారు శ్రీ దేశిరెడ్డి రామయ్యకు చెప్పారు

పి వి కె రావు ఎర్వీసు కమిషన్ వారు ఎంప్లాయ్‌మెంటు ఎస్ఛేంజీలనుగురించి చేలాగా ప్రభుత్వంమారాలి

మంత్రి ఆవిషయం ఆలోచిస్తాం

సహకారసంఘాల చట్టానికి సవరణబిల్లు

సంజీవయ్యగారి వివరణ

కర్నూలు, నవంబరు 8 సహకార సంఘాల చట్టాన్ని సవరించటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, త్వరలో ఇందుకు ఒక బిల్లు ప్రవేశపెట్టబడగలదనీ, ఈ బిల్లు తియారుగానే ఉన్నదనీ ఆంధ్ర ప్రభుత్వ ప్రణాళికాశాఖామంత్రి శ్రీ పంతులయ్యగారు నేడు శాసన సభలో విల్లడించారు. శ్రీ పి రామలింగయ్యగారు "చేనేత సంఘాలకు ఇస్తున్న ఆర్థిక సహాయం దుర్వినియోగంకాకుండా మాడటానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమయినా తీసుకుంటుందా అని ప్రశ్నించగా శ్రీ పంతులయ్యగారు బదులు చెపుతూ పై విషయం విల్లడించారు

శ్రీ వేమయ్యగారి ప్రశ్నకు బదులు చెపుతూ శ్రీ పంతులయ్యగారు 1958 54 లో రాష్ట్రంలో 113 సహకార సంఘాలు ఎత్తివేయ బడినాయని, అందులో రెండు హరిజన సంఘాలని చెప్పారు.

ప్రకడకోటయ్య: చేనేత సహకార సంఘాలు 550 లో జాదాపు 800 పని చేయటంలేదు కనుక ప్రభుత్వంవారు వాటికి ఆర్థికసహాయం చేయటమాలేక ప్రణాళికను రద్దుచేయటమా చేస్తారా

పంతులయ్య: మిగిలిన సహకార సంఘాలకంటె చేనేతసంఘాలే ఎక్కువ ప్రభుత్వ సహాయం పొందుతున్నాయి గౌరవసభ్యుడు ఇలా అనటంలో ఉద్దేశ్యం ఏమిటో తెలియటంలేదు

తదుపరి శ్రీ పంతులయ్యగారు రామలింగయ్యగారి ప్రశ్నకు బదులు చెపుతూ సహకారఎల్లుమాట చెప్పారు

ప్రకడకోటయ్య ప్రభుత్వం సహకారసంఘాలకు ఎహాయం చేయాలనుకుంటున్నదో లేదో తెలుసుకోవాలనుకుంటున్నాను

పంతులయ్య కాడిపెట్టు ఎక్కువా [illegible]

ప్రభుత్వోద్యోగుల పరీక్షలకు భాషలు

రాష్ట్రఅసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానం

కర్నూలు, నవంబరు 8 ఉపముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డిగారు యివాళ రాష్ట్ర శాసన సభలో శ్రీ జి రామారావుగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రభుత్వంలోని వివిధశాఖల ఉద్యోగులు పరీక్ష కొరకు భాషల సమస్యను ఆంధ్ర ప్రభుత్వం పూర్తిగా పరిశీలిస్తున్నదని తెలియజేశారు

శ్రీ రామారావు ప్రస్తుతం ఏ భాషలో పరీక్షలు జరపుతున్నారో చెబుతారా?

మంత్రి ఇంతవరకు కన్నడం లోనూ, తమిళంలోను పరీక్షలు జరపుతున్నారు ఇప్పుడు హిందీలోగాని, హిందూస్థానీలోగాని పరీక్షలు జరిపించాలని అనుకొంటున్నాము: పరీక్షలలో ఉత్తీర్ణులు కాకపోయినా ప్రమోషనల విషయంలో చిక్కేమీ ఉండదు

శ్రీ పి వెంకటసుబ్బయ్య జాన్ గజిటెడ్ ఆఫీసర్లు కూడా యీ పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని ఉన్నది ఇంక్రిమెంటు, ప్రమోషన్లు, ప్రాపేషన్లు యిలాంటి విషయంలో, యివ్వడం అనులలో ఉన్న నిబంధనల ప్రకారం, ఎక్ జి ఓలు చాలా యిబ్బందులకు గురి యౌతున్నారు ప్రభుత్వం యీ నిబంధనలను తొలగించేట్లు చూస్తారా?

మంత్రి ఈ విషయం ఆలోచనలో ఉన్నది నిబంధనలను మార్చేటప్పుడు జాన్ గజిటెడ్ ఆఫీసర్ నిబంధనలకు కూడా అది వర్తిస్తుంది ఇప్పుడు ఆంధ్ర ప్రభుత్వోద్యోగులకు తమిళం లోనూ, కన్నడంలోనూ పరీక్షలు అవసరం లేదు దానికి బదులుగా హిందీలోగాని, హిందూస్థానీలోగాని పరీక్షలు జరపాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మన రాష్ట్రంలో రెండవ భాషలో పరీక్ష పెట్టవలసిన అవసరం ఏమున్నది

మంత్రి హిందీ పరీక్ష పెటనందున నష్టమేమీలేదు

శ్రీ బావిలాల గోపాల కృష్ణయ్య ఈ సమస్య తేలేవరకు ప్రస్తుతి నిబంధనలను ప్రభుత్వం పాటించకుండా ఉంటుందా

మంత్రి ఆ విషయం ఆలోచిస్తాం

శ్రీ హనుమంతరావు హిందీ ఇంగ్లీషు భాషలలో పరీక్ష ఉంటుందంటున్నారు ఒక భాషలో మాత్రమే పరీక్ష పెట్టడం మంచిది కాదా

మంత్రి గ్రాడ్యుయేట్ అయిన వాడికి ఇంగ్లీషు తెలిసి ఉంటుంది గాబట్టి ఇంగ్లీషులో ప్రత్యేకంగా పరీక్ష పెట్టవలసిన పనిలేదు కనుక పరీక్ష ఒక హిందీలోనే ఉంటుంది

సిద్ధన్నగౌడు ఆంధ్రరాష్ట్రం యేర్పడిన తరువాతి నుంచీ, కొన్ని జిల్లాల్లో తెలుగురాని ఆఫీసర్లు ఉన్నారు తెలుగురాని ఆఫీసర్లను పంపివేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తుందా

మంత్రి ఆలిండియా సర్వీసుకు సంబంధించిన ఉద్యోగులను గురించి గౌరవ సభ్యుడు మాటాడుతున్నాడను కొంటా ఒక్క తెలుగు తప్పనివాళ్లే ఉండాలనడం రూల్సుకు విరుద్ధం కేంద్ర ప్రభుత్వం ఒక కోటా నిర్ణయించి, మన రాష్ట్రానికి ఆ ఆఫీసరను పంపుతుంది రెండవభాష పరీక్ష అల్లాంటి ఉద్యోగులకే ఉద్దేశింపబడింది

పుండూరీ కాఖాచారి ద్విభాషా ప్రాంతాలుండడంచేత, ఆ ప్రాంతాల భాషలలో పరీక్షలు అవసరమైనది అలాంటప్పుడు హిందీలో పరీక్ష ఎందుకు

మంత్రి హిందీ జాతీయ భాష గనుక

లభ్యమవ్న ఇతర రాష్ట్రాలలో వి తెలుగు ఆఫీసర్లను మన రాష్ట్రానికి పిలిపించడం సాధ్యంకాదా

మంత్రి తెలుగు తెలిసిన ఆఫీసర్లను తెచ్చుకోవచ్చు ఆలిండియా సర్వీసులలో తెలుగువారు బహు తక్కువ అన్న సంగతి మీకు తెలుసు గదా

పెన్నానదిపై చెన్నూరువద్ద వంతెన

త్వరలో ప్రారంభమవుతుందని మంత్రి వాగ్దానం

కర్నూలు, నవంబరు 8 ఉపముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డిగారు ఇవాళ శాసనసభలో శ్రీ ఎస్ శివరామరెడ్డిగారి ప్రశ్నకు సమాధానమిస్తూ, కడప జిల్లాలో చెన్నూరువద్ద పెన్నానదిపై వంతెన కట్టటానికి ప్రతిపాదన ఉన్నదని త్వరలోనే పని ప్రారంభం కావచ్చునని తెలియజేశారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఈ పనికి అందజాబయబడిన ఖర్చుఎంత?

ఉపముఖ్యమంత్రి అందజాలు సిద్ధంగానే ఉన్నవి అంతా సిద్ధంగానే ఉన్నది స్కీము మంజూరైంది గూడా, పని కొద్దిరోజుల్లో ప్రారంభమవుతుంది ఈ వంతెన నిర్మాణానికి అంచనా వేయబడిన ఖర్చు 24 లక్షల రూ॥లు

శ్రీ పి పరమేశ్వరరెడ్డి ఎప్పుడు ప్రారంభింపబడుతుంది, ప్రభుత్వంవారు కూచిన గా తెలియజేశారా?

ఉపముఖ్యమంత్రి రోజులో గాక గాయినా, ఒక నెలలో ప్రారంభమవుతుంది ఈ చిక్కులనుండి కాస్త ఊపిరి పలుపుకొని వ్యవధి దొరకగానే పని ప్రారంభించబడుతుంది. (స్వ వి)

మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి విద్యుచ్ఛక్తి

కర్నూలు, నవంబరు 8 మదనపల్లిలో ప్రభుత్వ ఆస్పత్రికి విద్యుత్ సౌకర్యం కల్గించేందుకు ప్లానులు ఎస్టిమేట్లు తయారైఉన్నవని, ప్రభుత్వం వాటిని పరిశీలిస్తున్నదని, త్వరలోనే పని ప్రారంభ మౌతుందని, పారిశుధ్య, ప్రజారోగ్య శాఖామంత్రి శ్రీ డి సంజీవయ్యగారు యివాళ శాసనసభలో శ్రీ డి వీరారామయ్యగారి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు

మొగల్తుర్రుగ్రామంలో విద్యుద్దీపాలు

కర్నూలు, అక్టోబరు 31: ఈ పనిమీదనలోని మొగల్తుర్రుగ్రామంలో విద్యుద్దీపాలకు, రాజ్యసభ-ఉపాధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రారంభోత్సవం చేశారు ఆ సందర్భంలో జరిగిన సభకు శ్రీమతి డి లక్ష్మీబాయమ్మగారు అధ్యక్షతవహించారు

సత్యనారాయణరాజుగారు మాటాడుతూ విద్యుద్దీపాలకు సరఫరా అభివృద్ధికి ఆంధ్రప్రభుత్వం చేసున్న కృషిని వివరించారు పంచాయతీబోర్డు తరఫున రాజుగారికి స్వాగతపత్రం సమర్పించబడింది బోర్డువారు ఉత్సవ కార్యక్రమానికి వచ్చినవారందరికీ తేనీటివిందు చేశారు

ప్రభుత్వ విద్యుచ్ఛక్తి శాఖ అసిస్టెంటు ఇంజనీరు పథిల మాట్లాడుతూ పాలకొల్లు పట్టణంలో చేరిన శివదేవునిదిక్కులు, శృంగవృక్షం, యలమంచిలి గ్రామాలకు వచ్చే బదులు పెలాఖరులో గా పెన్నాడ పెసెమెంటగ్రామాలకు వచ్చేజనవరినెలలోనూ, కుముదవల్లి, పాలకోడేరు గ్రామాలకు మార్చి నెలలోనూ విద్యుచ్ఛక్తి యివ్వబడుతుంది. ఇందుకు 1½ లక్షలు ఖర్చు అయినట్లు ఖర్చు చేయబడిందని తెలియజేశారు మొగల్తుర్రుగ్రామానికి విద్యుచ్ఛక్తి సరఫరాచేయుటకు 80 వేలు ఖర్చుఅయింది దని చెప్పారు జిన్నూరులరాయపురం, అయిభీమవరం, చెరకుమిల్లి గ్రామాలకు గూడా త్వరలో నే విద్యుచ్ఛక్తి ఇవ్వబడుతుందని చెప్పారు. (స్వ వి)

జయంతి ట్యుటోరియల్ కాలేజి

48, హారిస్‌రోడ్డు, పురుసేపట్ట, మద్రాసు-2

జయంతి కాలేజీలో జయం నిశ్చయం

గత పెషన్ అతులిత ఫలితం —

100-కి 95 మంది ఉత్తీర్ణులు

ఉన్నత విద్యలో ఉత్తమ శిక్షణ.

ఈ కాలేజీ ప్రాధేయపర్చు—

అనేక సంవత్సరాల అనుభవంతో అరిచేతిన అభ్యాతపరుల కూటలు చేయు నేలకు—ఈ విద్యా నిలయం

విద్యార్థుల కల్పకంబు — వినరా ఆంధ్రా!

ఈ క్రింది పరీక్షలకు చదివేవారికి ఫలితములెన శిక్షణ:
(I) I A (II) I A Sc (III) B A (IV) B Sc
ఫలక యంత్రి పూర్వరపాయం సంపత్తిగల లాబోరేటరీ స్వగృహంతో పాటిగా సర్వ సౌకర్యాలతగల హాస్టలు

1955 సం॥ మార్చి పరీక్షలకు
10-11 54 నుంచి క్లాసులు ప్రారంభం,
"తామసించి చేయదగ దట్టి కార్యంబు"
వెంటనే దరఖాస్తు పంపండి

0-4-0 పోస్టు స్టేట్సు పంపినవారికి కాలేజీని గూర్చిన సమగ్ర వివరములుగల ప్రాస్పెక్టస్ పంపబడును

జయంతి లక్ష్మీనారాయణ, యం ఏ,
ప్రిన్సిప